www.akshratimes.com

తెలుగు దినపత్రిక

# అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

PRGI.NO : APTEL /26/A4786

సంపుటి : 01 సంచిక : 21 పేజీలు : 08, వెల రూ. 1 రూ/ బుధవారం 01 - 07 - 2026

Published by EAST GODAVARI : Circulated by: East Godavari, Polavaram, Kakinada



ప్రభుత్వంతో పనిచేయడానికి మేమిక్కడ లేం వీడ్కోలు సభలో జస్టిస్ రఘునందన్ రావు

# ఖనిజ సంపదపై చంద్రబాబు మాస్టర్ ప్లాన్

- ఆదాయం పెంపే లక్ష్యంగా కీలక ఆదేశాలు
- రాష్ట్రంలో ఖనిజ నిల్వల గుర్తింపునకు మినరల్ మ్యాపింగ్ చేయాలని సీఎం ఆదేశం
- ఖనిజాలకు రాష్ట్రంలోనే విలువ జోడింపు ద్వారా ఆదాయం పెంచడంపై ప్రత్యేక దృష్టి
- అరుదైన ఖనిజాల వెలికితీతకు క్లస్టర్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచన
- టెక్నాలజీ వినియోగంతో ఉచిత ఇసుక సరఫరాను పటిష్టంగా పర్యవేక్షించాలని స్పష్టం



**అమరావతి :** రాష్ట్రంలో అందుబాటులో ఉన్న అపారమైన ఖనిజ సంపదను సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖనిజ నిక్షేపాలను గుర్తించేందుకు సమగ్రమైన 'మినరల్ మ్యాపింగ్' చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కేవలం ముడి ఖనిజాలను వెలికితీయడమే కాకుండా, వాటికి రాష్ట్రంలోనే విలువ జోడించే (వాల్యూ యాడిషన్) ప్రక్రియలను ప్రోత్సహించడం ద్వారా గరిష్ఠ ప్రయోజనం పొందాలని స్పష్టం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "దేశంలోని కొన్ని రాష్ట్రాలు కేవలం ఖనిజాల ద్వారా వచ్చే - మిగతా 2 లో



## వికసిత భారత్ లక్ష్య సాధనలో యువతదే కీలక పాత్ర

- విశాఖలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని రాష్ట్రపతి పిలుపు
- కేంద్రీయ గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో ప్రసంగం
- పట్టభద్రుల్లో 40 శాతం, స్వర్ణ పతక విజేతల్లో 70శాతం అమ్మాయిలేనని హర్షం
- గిరిజన విశ్వవిద్యాలయాలు ఆత్మవిశ్వాస కేంద్రాలుగా ఎదగాలి

**విశాఖపట్నం :** వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో దేశ యువతదే కీలక పాత్ర అని... విద్య, సాధికారతే వారి ప్రధాన ఆయుధాలని రాష్ట్రపతి ద్రౌపది - మిగతా 2 లో

## ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేదే నిజమైన విద్య




- రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్
- విశాఖలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవంలో పాల్గొన్న లోకేశ్
- అన్ని వర్గాల అభివృద్ధితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుందని వ్యాఖ్య
- విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దుతామని స్పష్టం
- కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్

**అమరావతి :** ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే అసలైన విద్య అని, కేవలం డిగ్రీలు సంపాదించడం విద్యకు పరమార్థం కాదని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఉద్ఘాటించారు. నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికి, దేశంలోని ప్రతి మూలకు చేరినప్పుడే వికసిత్ భారత్ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. మంగళవారం విశాఖపట్నంలోని నోవాటెల్ హోటల్‌లో జరిగిన కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం (సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) తొలి స్నాతకోత్సవంలో మంత్రి లోకేశ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, - మిగతా 2 లో

## దేశానికి బలమైన ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత,జాతీయ భద్రతే మూలస్తంభాలు





- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- వడోదరలో వైబ్రంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో రక్షణ మంత్రి ప్రసంగం
- 2003లో ప్రారంభమైన వైబ్రంట్ గుజరాత్ ఇప్పుడు వికసిత్ భారత్ లక్ష్యానికి జాతీయ ఉద్యమంగా మారిందన్న రాజ్‌నాథ్
- ఆర్థికాభివృద్ధి, జాతీయ భద్రత రెండూ విడదీయరాని అంశాలని స్పష్టం

## తెలంగాణలో నిలిచిపోయిన భూముల రిజిస్ట్రేషన్లు

- తెలంగాణలో సర్వర్లు డౌన్!
- రెండు రోజులుగా పనిచేయని సర్వర్లు!
- స్తంభించిన స్లాట్ బుకింగ్,చలాన్,ఈ-కేవైసీ సేవలు
- కార్యాలయాల వద్ద ప్రజలు పడిగాపులు
- మూడు నెలల్లో ఇది నాలుగోసారి
- సర్వర్ల పునరుద్ధరణకు సాంకేతిక బృందం కసరత్తు

**హైదరాబాద్ :** తెలంగాణ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు స్తంభించిపోయాయి. సాంకేతిక - మిగతా 2 లో




## బంగారం చిమ్మే అగ్నిపర్వతం

- ఏటా రూ.19 కోట్ల విలువైన పసిడి గాల్లోకి!
- అంటార్కిటికాలోని మౌంట్ ఎరెబస్ ప్రత్యేక అగ్నిపర్వతం
- రోజూ 80 గ్రాముల బంగారం సూక్ష్మ కణాల విడుదల
- బంగారం వెయ్యి కి.మీ. దూరం వరకు ప్రయాణం
- సూక్ష్మ స్ఫటికాల రూపంలో బయటకు




## అమర్‌నాథ్ యాత్రకు ఉగ్రముప్పు.. కేంద్రం హై అలర్ట్!

- యాత్ర మార్గంలో కట్టుదిట్టమైన భద్రత
- ఏఐ కెమెరాలు, డిజిటల్ స్కానింగ్ ఏర్పాటు
- జమ్ముకశ్మీర్‌లో కొనసాగుతున్న గాలింపు చర్యలు
- జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర
- ప్రారంభయాత్రికులు సూచనలు పాటించాలని విజ్ఞప్తి
- అమర్‌నాథ్ యాత్రపై నిఘా సంస్థల సమాచారంతో అప్రమత్తత

**ఢిల్లీ :** జులై 3న ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్ర నేపథ్యంలో భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. యాత్రను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులకు ప్రయత్నించే అవకాశం ఉందని భారత నిఘా సంస్థలు అప్రమత్తం చేసినట్లు సమాచారం. దీంతో యాత్ర మార్గమంతా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.నిఘా వర్గాల సమాచారం ప్రకారం.. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తున్‌ఖ్వా, బలూచిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) ప్రాంతాల్లో కల్లోల - మిగతా 2 లో





## రేపు తెలంగాణ కేబినెట్ అత్యవసర భేటీ

- రేపు మధ్యాహ్నం 3 గంటలకు రేవంత్ అధ్యక్షతన కేబినెట్ భేటీ
- ఈరోజు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిన చీఫ్ సెక్రటరీ
- ఉన్నతాధికారులంతా కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆవే

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర కేబినెట్ అత్యవసరంగా భేటీ కానుంది. జులై 2వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ కీలక సమావేశం జరగబోతోంది. సచివాలయంలోని 6వ అంతస్తులో - మిగతా 2 లో

## తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు



- బీఆర్ఎస్ నేత హరీశ్ రావు
- సిగాచి పరిశ్రమలో 54 మంది కార్మికులు సజీవదహనమైన ఘటనను గుర్తు చేసుకున్న హరీశ్
- 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నా రేవంత్ రెడ్డి రాలేదని విమర్శ
- మృతి చెందిన కార్మికుల కుటుంబాలను మోసం చేయవద్దని వ్యాఖ్య

**హైదరాబాద్ :** తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమలో కూలి కోసం వలస వచ్చిన 54 మంది పేద కార్మికులు - మిగతా 2 లో

## రూ.2,482 కోట్ల రైతు భరోసా నిధులు విడుదల

- రైతు భరోసా కింద తొలివిడతలో 41.37 లక్షల మంది రైతులకు సాయం
- రూ.2,482 కోట్లు నిధుల విడుదల
- శిల్పకళా వేదికగా జరిగిన సభలో నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- వరిసాగు తగ్గించి మెట్టపంటలు వేసుకోండి
- రైతులకు సీఎం రేవంత్ రెడ్డి సూచన



**హైదరాబాద్ :** ఎల్‌నినో ప్రభావం వల్ల ఈసారి తక్కువ వర్షాలు పడతాయని, రైతులు వరి సాగు తగ్గించి మెట్ట పంటలు వేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి పంటల పెట్టుబడి కోసం మొదటి విడతలో 41.37 లక్షల మంది రైతులకు రూ.2,482 కోట్లు రైతు భరోసా నిధులను శిల్పకళావేదికవద్ద సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం ప్రసంగించారు. వ్యవసాయం అంటే దండగ కాదు పండగ అనుకునేలా చేస్తున్నామని తెలిపారు. 30 నెలలుగా రైతుసంక్షేమం కోసం కృషిచేస్తున్నామని వివరించారు. సాగు పనులు మొదలయ్యే నాటికే రైతుభరోసా అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. 25 లక్షల మంది రైతులకు రూ. 2లక్షలలోపు రుణాలన్నీ మాఫీ చేశామన్న సీఎం రుణమాఫీ కింద ఆర్నెళ్లలోనే రైతుల ఖాతాల్లో రూ. 22,600 కోట్లు వేశామని గుర్తుచేశారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ - మిగతా 2 లో

# సంపాదకీయం

## సెషెల్స్‌తో మరింత బంధం

కేవలం 115 చిన్న చిన్న దీవుల సమాహారం. అందులో నివసించటానికి పనికొచ్చేవి నాలుగంటే నాలుగే. జనాభా చూస్తే లక్షా 30 వేలు. దేశ భూభాగం కేవలం 455 చదరపు కిలోమీటర్లు మాత్రమే. ఇంత చిన్న దేశం సెషెల్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజులు పర్యటించారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో అత్యంత కీలకస్థానంలో ఉన్న ఈ ద్వీపకల్పం ఆఫ్రికా తూర్పు తీరానికి సమీపంలో, హిందూమహా సముద్రంలోని అంతర్జాతీయ నౌకా రవాణా మార్గాలకు సమీపంలో ఉంది. ఇది ఆసియా--ఆఫ్రికా సముద్ర మార్గాల కూడలి కనుక ఆఫ్రికా, యూరప్, పశ్చిమాసియా దేశాలకు వెళ్లే నౌక లన్నీ ఈ ప్రాంతంనుంచే పోవాలి. ఆ నౌకలు నిత్యం ముడిచమురు, సహజవాయు నిక్షేపాలు, ఆహారపదార్థాలు, ముడి సరుకులు మోసుకుపోతుంటాయి. ఆ దేశాధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీ ఈ ఏడాది మొదట్లో మన దేశం వచ్చారు. అటు తర్వాత మన దేశం అక్కడికి 250 టన్నుల ఆహార పదార్థాలు, భవన నిర్మాణాలకు అవసరమయ్యే సిమెంట్, ఇతరమైనవి పంపింది. దానికి కొనసాగింపుగా మోదీ జరిపిన ప్రస్తుత పర్యటనలో ఇరు దేశాలమధ్యా 19 అంశాల్లో అంగీకారం కుదిరింది. తమవంటి ద్వీపకల్ప దేశాల ఆకాంక్షలను ప్రపంచ వేదికలపై ఎలుగెత్తిచాటుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న భారత్‌పై ఆ దేశంలో ఆదరాభిమానాలున్నాయి. 1986లో అప్పటి దేశాధ్యక్షుడైన ఫ్రాన్స్ ఆల్బర్ట్ రెనే సోవియెట్ యూనియన్ పర్యటనకెళ్లినప్పుడు సెషెల్స్‌లో తిరుగుబాటుకు కుట్ర పన్నిన వైనంపై ముందస్తు సమా చారం అందుకున్న నాటి ప్రధాని రాజీవ్ గాంధీ హుటాహుటీన నావికా దళాన్ని పంపి దాన్ని అణిచేశారు. సెషెల్స్ నిడివి చిన్నదైనా సాగరజలాల్లో దాని ప్రత్యేక ఆర్థిక మండలి (ఈఎస్‌జెడ్) ఏకంగా 13.7 లక్షల చదరపు కిలోమీటర్లు. అంటే భూభాగంకన్నా దాని సముద్ర వ్యాప్తి దాదాపు 3,000 రెట్లు అధికం. హిందూ మహాసముద్రంలో చైనా క్రమేపీ తన ప్రాబల్యాన్ని విస్తరించుకోవటానికి ముత్యాల తీగ (స్ట్రింగ్ ఆఫ్ పెరెల్స్) పేరిట పాగా వేయాలని చూస్తోంది. ఆఫ్రికా తీరమైన జిబూటిలో ఇప్పటికే సైనిక స్థావరం ఏర్పాటులో బిజీగా ఉంది. కనుక ఈ ప్రాంతంలో తన పట్టు నిలుపుకొనాలంటే సెషెల్స్‌తో భారత్‌కు బలమైన బంధం ఉండితీరాలి. కోస్తా రాడార్ నెట్ వర్క్ పేరిట మన దేశం ఏర్పాటుచేసిన వ్యవస్థ ఆ ప్రాంతంలో ప్రయాణించే ప్రతి నౌక కదలికనూ ఎప్పటికప్పుడు తెలుసుకుంటోంది. అక్కడ సముద్ర దొంగల బెడద కూడా ఎక్కువే. దాంతోపాటు మాదకద్రవ్యాల స్మగ్లింగ్, అక్రమ చేపలవేట ఉంటాయి. ఇలాంటి సమస్యలను ఎదుర్కొనటానికి రాడార్ నెట్ వర్క్ ఎంతగానో తోడ్పడుతున్నది. దీంతోపాటు మన దేశం డోర్నియర్ నిఘా విమానాలనూ, గస్తీ నౌకలనూ బహుమతిగా ఇచ్చింది. వాటిపై సెషెల్స్ రక్షణ సిబ్బందికి శిక్షణనిచ్చింది. 2020లో ఆ దేశ సుప్రీంకోర్టు భవనాన్ని ఉచితంగా నిర్మించి ఇచ్చింది.ప్రసిద్ధ నావికుడు వాస్కోడిగామా 1502లో తొలిసారి ఈ ద్వీపకల్పాన్ని సందర్శించి నప్పుడు ఇక్కడ మానవ సంచారం లేదని చెబుతారు. అటుతర్వాత 1756లో ఫ్రాన్స్ దీన్ని తమ అధీనంలోకి తెచ్చుకుంది. అప్పటి ఫ్రాన్స్ ఆర్థికమంత్రి జీన్ మోరో సెషెల్స్ పేరిట ఈ ద్వీపకల్పానికి సెషెల్స్‌గా నామకరణం చేశారు. 1770లో ఇక్కడ వ్యవసాయ పనులకు ఫ్రాన్స్ ఆఫ్రికానుంచి భారీయెత్తున కార్మికులను తరలించింది. అప్పుడు మన దేశం నుంచి కూడా వెళ్లారు. నెపోలియన్ యుద్ధాల్లో ఒకదానిలో ఫ్రాన్స్ ఓడిపోవటంతో 1814లో ఇది బ్రిటన్ అధీనంలోకి వచ్చింది. చివరకు 1976లో దీనికి స్వాతంత్ర్యం వచ్చింది. ప్రస్తుత సెషెల్స్ జనాభాలో 12 శాతంమంది మన దేశంనుంచి వలసవెళ్లిన గుజరాత్, తమిళనాడులకు చెందినవారే. హిందూ మహాసముద్ర ప్రాంత ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతోంది. అవకాశం దొరికితే కాలూనడానికి చైనాతోపాటు చాలా దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ ప్రాంతం శాంతియుత మండలంగా ఉండాలని మన దేశం మొదటినుంచీ కోరుకుంటోంది. ఇరు దేశాల సంబంధాలూ భద్రతకే పరిమితం కాకుండా పర్యావరణ పునరు ద్ధరణ, పరిశ్రమలు, పునరుత్పాదక ఇంధన వనరులు, డిజిటల్ రంగ సదుపాయాలు వగైరాలకు సైతం విస్తరించాయి. ఇరు దేశాల బాంధవ్యం మున్ముందు మరింతగా ఎదుగు తుందని మోదీ పర్యటన నిరూపించింది.

## అమర్‌నాథ్ యాత్రకు ఉగ్రముప్పు.. కేంద్రం హై అలర్ట్!


**మొదటిపేజీ తరువాయి -** పరిస్థితులు నెలకొన్నాయి. వాటి నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ భారత్‌లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేయవచ్చని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అమర్‌నాథ్ యాత్రను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.నిఘా సంస్థలు గుర్తించిన సమాచారం ప్రకారం.. జమ్మూకశ్మీర్‌లో అడవుల్లో దాక్కున్న కొంతమంది ఉగ్రవాదులతో పాక్ మూకలు సంప్రదింపులు జరిపే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున దాడులు జరిపేలా వారిని ప్రేరేపించే యత్నాలు జరుగుతున్నాయని భద్రతా వర్గాలు భావిస్తున్నాయి.ఈ హెచ్చరికల నేపథ్యంలో యాత్ర మార్గంలో భారీగా పోలీసు, భద్రతా బలగాలను మోహరించారు. ఉగ్రవాద వ్యతిరేక నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. అత్యాధునిక కృత్రిమ మేధ ఆధారిత కెమెరాలు, డిజిటల్ స్కానింగ్ వ్యవస్థలను కూడా ఏర్పాటు చేశారు. యాత్రికుల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.ఇదే సమయంలో జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఆపరేషన్‌లు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. బలగాలు అప్రమత్తంగా ఉన్నప్పటికీ, యాత్రికులు అధికారిక సూచనలు పాటించాలని, వదంతులను నమ్మొద్దని భద్రతా వర్గాలు సూచిస్తున్నారు.

## బంగారం చిమ్మే అగ్నిపర్వతం

**మొదటిపేజీ తరువాయి -** అగ్నిపర్వతాలు అంటే లావా, బూడిద, విషవాయువులు మాత్రమే గుర్తుకు వస్తాయి. కానీ అంటార్కిటికాలో ఉన్న ఓ అగ్నిపర్వతం మాత్రం అందుకు పూర్తి భిన్నం. అది ఏటా రూ.కోట్ల విలువైన స్వచ్ఛమైన బంగారాన్ని సూక్ష్మ కణాల రూపంలో గాల్లోకి విడుదల చేస్తోంది. ఈ అరుదైన ప్రకృతి విశేషం ఇప్పటికీ శాస్త్రవేత్తలకు అంతుబట్టని మిస్టరీగా మిగిలింది.అంటార్కిటికాలోని రాస్ దీవిలో ఉన్న 'మౌంట్ ఎరెబస్' ప్రపంచంలోనే అత్యంత దక్షిణాన యాక్టివ్‌గా ఉన్న అగ్నిపర్వతం. ఇందులో ఎప్పుడూ మరిగే లావా సరస్సు ఉంటుంది. అదే దీని ప్రత్యేకతల్లో ఒకటి. మరో విశేషం ఏంటంటే.. ఈ అగ్నిపర్వతం నుంచి రోజూ సుమారు 80 గ్రాముల స్వచ్ఛమైన బంగారం సూక్ష్మ స్ఫటికాల రూపంలో బయటకు వస్తుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ప్రస్తుత బంగారం ధరల ప్రకారం చూస్తే ఇది రోజుకు సుమారు రూ.5.6 లక్షలు, ఏడాదికి దాదాపు రూ.19 కోట్ల విలువ చేస్తుంది.ఈ బంగారం సాధారణంగా కనిపించే ధూళి కాదు. అత్యంత సూక్ష్మమైన స్ఫటికాల రూపంలో ఉంటుంది. కొన్ని కణాలు 60 మైక్రోమీటర్ల పరిమాణం కలిగి ఉంటాయని పరిశోధనలు వెల్లడించాయి. అగ్నిపర్వతం నుంచి వెలువడే వాయువులతో కలిసి ఇవి దాదాపు వెయ్యి కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించి చివరకు అంటార్కిటికా మంచుపై పడతాయి.బంగారం కణాలు అగ్నిపర్వతాల నుంచి బయటకు రావడం కొత్త విషయం కాదు. హవాయిలోని కిలౌయా, ఇటలీలోని ఎట్నా, అలాస్కాలోని ఆగస్టిన్, మెక్సికోలోని ఎల్ చిచోన్ అగ్నిపర్వతాల దగ్గర కూడా స్వల్ప స్థాయిలో ఇలాంటి ఆనవాళ్లు గుర్తించారు. అయితే మౌంట్ ఎరెబస్‌లో ఈ ప్రక్రియ చాలా భిన్నంగా జరుగుతోంది.ఈ బంగారం ఎలా ఏర్పడి గాల్లోకి చేరుతుందన్న ప్రశ్నకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదు. కొందరు శాస్త్రవేత్తలు అగ్నిపర్వత వాయువులు చల్లబడే సమయంలో బంగారం స్ఫటికాలుగా మారుతుందని భావిస్తున్నారు. మరికొందరు మాత్రం లావా సరస్సు ఉపరితలంపైనే ఈ స్ఫటికాలు ఏర్పడి, తర్వాత వాయువులతో కలిసి గాల్లోకి ఎగిరిపోతాయని అంచనా వేస్తున్నారు. మూడు దశాబ్దాలకుపైగా పరిశోధనలు సాగుతున్నా ఈ రహస్యం ఇంకా వీడలేదు.

## తెలంగాణలో నిలిచిపోయిన భూముల రిజిస్ట్రేషన్లు




**మొదటిపేజీ తరువాయి -** లోపాలతో ప్రధాన సర్వర్లు గత రెండు రోజులుగా పనిచేయ డంలేదని తెలుస్తోంది. భూములు, ఇళ్లు, ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దీంతో రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. సర్వర్లు పనిచేయక పోవడంతో కొత్త స్లాట్ బుకింగ్‌లు, చలాన్ చెల్లింపులు, ఈ-కేవైసీ వంటి ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ముందుగానే ముహూర్తాలు చూసుకుని స్లాట్‌లు బుక్ చేసుకున్న క్రయ, విక్రయదారులు సాక్షులతో కలిసి కార్యాలయాలకు చేరుకున్నా, గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.గత మూడు నెలల్లో సాంకేతిక సమస్యల కారణంగా రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోవడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. తరచూ ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక లోపం ఎక్కడ తలెత్తిందనే విషయంపై క్షేత్రస్థాయి అధికారులకు కూడా సమాచారం లేదు. వారు ప్రజలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. దీంతో కార్యాలయాల వద్ద గందరగోళం నెలకొంది. సాఫ్ట్‌వేర్‌లో ఏర్పడిన సమస్యను గుర్తించి సర్వర్లను పునరుద్ధరించేందుకు రాష్ట్ర స్థాయి సాంకేతిక బృందం చర్యలు చేపట్టిందని ఉన్నతాధికారులు తెలిపారు. సేవలు ఎప్పటికి పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తారనే విషయంపై మాత్రం ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

# ఖనిజ సంపదపై చంద్రబాబు మాస్టర్ ప్లాన్

**మొదటిపేజీ తరువాయి -**

ఆదాయంతోనే రెవెన్యూ మిగులు సాధిస్తున్నాయి. మన రాష్ట్రంలోనూ ఖనిజ సంపదకు మార్కెట్ క్యాపిటలైజేషన్ ద్వారా విస్తృత అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏపీఎండీసీ ద్వారా ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలి. దీనిపై నిపుణులతో అధ్యయనం చేయించి, ఒక పటిష్టమైన విధానాన్ని రూపొందించాలి" అని అన్నారు. బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము, మాంగనీస్, అల్యూమినా వంటి ఖనిజాలకు ఇక్కడే విలువ జోడింపు ప్రక్రియలు జరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.

### అరుదైన ఖనిజాలపై ప్రత్యేక దృష్టి

ఎలక్ట్రానిక్స్, మాగ్నెట్స్, అణు ఇంధనం వంటి వ్యూహాత్మక రంగాల్లో కీలకంగా ఉపయోగపడే అరుదైన భూ ఖనిజాల (రేర్ ఎర్త్ మినరల్స్)పై సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఏపీ, ఒడిశా, కేరళ రాష్ట్రాల్లో లభ్యమయ్యే ఈ ఖనిజాల కోసం ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. టైటానియం, ఇలమనైట్, మోనజైట్ వంటి అత్యంత విలువైన ఖనిజాల నిల్వలను కచ్చితంగా అంచనా వేయాలన్నారు. అలాగే, రాష్ట్రంలోని జొన్నగిరి, చిత్తూరు జిల్లా చిగురుగుంట ప్రాంతాల్లో ఉన్న బంగారం నిల్వలపై మరింత లోతుగా అధ్యయనం చేసి, ఇతర బ్లాకుల్లోనూ అన్వేషణ జరపాలని గనుల శాఖకు సూచించారు. రాష్ట్రంలో మొత్తం 126 ప్రాంతాల్లో క్రిటికల్, బల్క్, ఇతర విలువైన ఖనిజాలను గుర్తించినట్లు అధికారులు ఈ సమావేశంలో సీఎంకు వివరించారు.

### టెక్నాలజీతో ఇసుక పర్యవేక్షణ

ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ఇసుక విధానంలో పారదర్శకతకు, అక్రమాలకు తావులేకుండా చూడటానికి టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. "ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం సుమారు రూ.1000 కోట్ల ఆదాయాన్ని వదులుకుని ఇసుకను ఉచితంగా అందిస్తోంది. ఇది దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే" అని స్పష్టం చేశారు. ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు, శాటిలైట్ చిత్రాల ద్వారా నిరంతర నిఘా, ఇసుక రవాణా చేసే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గనుల తవ్వకాలను కట్టుదిట్టంగా నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి గరిష్ట ఆదాయం సమకూరేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేదే నిజమైన విద్య

**మొదటిపేజీ తరువాయి -**

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "ప్రతి తరం ఒక దేశాన్ని వారసత్వంగా స్వీకరిస్తుంది. కానీ ఆ దేశ భవిష్యత్తును నిర్ణయించేది విద్య మాత్రమే. విశ్వవిద్యాలయాలు కేవలం డిగ్రీలు అందించే సంస్థలు కావు. అవి కలలకు రూపమిస్తాయి, ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయి, నాయకులను తయారు చేస్తాయి. ఈ రోజు జరుగుతున్నది కేవలం ఒక స్నాతకోత్సవం కాదు, ఇది అవకాశాల, సమ్మిళిత అభివృద్ధి వేడుక" అని అభివర్ణించారు.అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెంది, అన్ని వర్గాలు భాగస్వాములైనప్పుడే వికసిత్ భారత్ సాధ్యమని లోకేశ్ తెలిపారు. "గిరిజన ప్రాంతాల్లోని విశ్వవిద్యాలయాలు కేవలం విద్యా కేంద్రాలుగా కాకుండా, సామాజిక పరివర్తనకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి. ఒక కుటుంబంలో తొలి తరం విద్యార్థి పట్టభద్రుడైతే, ఆ కుటుంబంతో పాటు దేశం కూడా పురోగమిస్తుంది. మన గిరిజన వారసత్వాన్ని కాపాడుకుంటూ, పరిశోధనలు, ఆవిష్కరణల ద్వారా ప్రతి పౌరుడికి సాధికారత కల్పించడమే వికసిత్ భారత్ స్ఫూర్తి" అని ఆయన వివరించారు.ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యుగంలో మానవ విలువల ప్రాధాన్యతను లోకేశ్ నొక్కిచెప్పారు. "ఏఐ మనకు సమాధానాలు ఇవ్వగలదు, కానీ మానవీయ విలువలు, జిజ్ఞాస, కరుణ, వ్యక్తిత్వం వంటి లక్షణాలను ఎప్పటికీ భర్తీ చేయలేదు. ఈ విలువలు గొప్ప విశ్వవిద్యాలయాల్లోనే పెంపొందుతాయి. అందుకే వర్సిటీలు నైపుణ్యం ఉన్న వృత్తి నిపుణులతో పాటు బాధ్యతాయుతమైన పౌరులను, మానవతా దృక్పథం కలిగిన నాయకులను తయారు చేయాలి" అని ఆయన ఆకాంక్షించారు.ప్రధాని మోదీ కలలుగన్న వికసిత్ భారత్ నిర్మాణంలో నాణ్యమైన విద్య, ఆవిష్కరణలే కీలకమని లోకేశ్ అన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు అభినందనలు తెలుపుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ఉన్నత విద్యలో సమూల మార్పులు తీసుకువస్తున్నామని తెలిపారు. "మా లక్ష్యం డిగ్రీలు పొందిన విద్యార్థులను తయారు చేయడం కాదు, భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడం. పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్యాలు, పరిశోధన, ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ భవిష్యత్ విశ్వవిద్యాలయాలను నిర్మిస్తున్నాం. ప్రతి విద్యార్థి ఉపాధికి అర్హుడు కావాలి, ప్రతి వర్సిటీ ఆవిష్కరణలకు కేంద్రంగా మారాలి" అని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "డిగ్రీ మీకు వృత్తిని ఇస్తుంది, కానీ మీ వ్యక్తిత్వమే మీకు గౌరవాన్ని సంపాదిస్తుంది. సమాజానికి మీరు చేసే సేవే మీకు శాశ్వత వారసత్వాన్ని అందిస్తుంది" అని హితవు పలికారు.అంతకుముందు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా బంగారు పతకాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, వర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ మదన్ లాల్ మీనా, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టీ.శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ లక్ష్య సాధనలో యువతదే కీలక పాత్ర

**మొదటిపేజీ తరువాయి -** ముర్ము అన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే మన గిరిజన సంస్కృతి, వారసత్వానికి పునరుజ్జీవం తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం నాడు విశాఖలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం (సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) తొలి స్నాతకోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పట్టాలు, పతకాలు అందుకున్న విద్యార్థులకు, వారికి మార్గనిర్దేశం చేసిన అధ్యాపకులకు, ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ యూనివర్సిటీలో పట్టాలు పొందిన విద్యార్థులలో దాదాపు 40 శాతం మంది, స్వర్ణ పతకాలు సాధించిన వారిలో 70 శాతం మంది అమ్మాయిలే కావడం పట్ల ఆమె ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు. ఇది మహిళా సాధికారతకు, లింగ సమానత్వం పట్ల సంస్థకున్న నిబద్ధతకు నిదర్శనమని ప్రశంసించారు.గిరిజన విశ్వవిద్యాలయాలపై ప్రత్యేక బాధ్యతలు ఉన్నాయని రాష్ట్రపతి గుర్తుచేశారు. ఈ సంస్థలు కేవలం విద్యా కేంద్రాలుగా మిగిలిపోకుండా, గిరిజన సమాజంలో ఆత్మవిశ్వాసం, నాయకత్వం, విధాన రూపకల్పనకు కేంద్రాలుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి, వనాధికారాల కోసం క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన బాధ్యత ఇలాంటి సంస్థలపై ఉందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో ఈ విశ్వవిద్యాలయం గిరిజన యువత సర్వతోము ఖాభివృద్ధికే కాకుండా, ఈ ప్రాంత సమగ్ర వికాసానికి కూడా గణనీయమైన కృషి చేస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ప్రియమైన విద్యార్థులారా, ఈ స్నాతకోత్సవం మీ జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టం. ఇది సంతోషించుకునే రోజే అయినా, భవిష్యత్తుపై సంకల్పం తీసుకోవడానికి కూడా ప్రేరణనిస్తుంది. వేగంగా మారుతున్న ప్రపంచంలో నిలదొక్కుకోవా లంటే యువత నూతన నైపుణ్యాలను నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. పుస్తక పరిజ్ఞానంతో పాటు, మీ పరిసరాల నుంచి నేర్చుకుంటూ, ఆచరణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. తమ సంస్కృతి, సంప్రదాయాలతో అనుబంధం కొనసాగిస్తూనే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాలని అన్నారు.అటవీ ఉత్పత్తులు, హస్తకళలు, చిరుధాన్యాలు, ఔషధ మొక్కలు, ఎకో-టూరిజం, స్థానిక నైపుణ్యాలను ప్రోత్సహించేలా గిరిజన విశ్వవిద్యాలయాల్లో నూతన ఆవిష్కరణలు జరగాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ దిశగా ఉత్తరాంధ్ర గిరిజన తెగల సాధికారత కోసం ఈ వర్సిటీ 'సైన్స్ అండ్ టెక్నాలజీ హబ్'ను నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. గిరిజన సంక్షేమం, ప్రజారోగ్యం, వాతావరణ మార్పులు, ఆహార భద్రత, ఇంధన పరి రక్షణ వంటి అంశాలపై ఈ విశ్వవిద్యాలయం దృష్టి సారించిందని తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. సమ సమాజంతో కూడిన వికసిత భారత్ నిర్మాణంలో ఈ అంశాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె పేర్కొన్నారు.

# దేశానికి బలమైన ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, జాతీయ భద్రతే మూలస్తంభాలు

**మొదటిపేజీ తరువాయి -** బలమైన ఆర్థిక వ్యవస్థ, అత్యాధునిక సాంకేతిక సామర్థ్యం, పటిష్ఠమైన జాతీయ భద్రత ఈ మూడూ ఒక గొప్ప దేశానికి మూలస్తంభాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. గుజరాత్‌లోని వడోదరలో నిర్వహించిన వైబ్రంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైబ్రంట్ గుజరాత్ వేదిక గత రెండు దశాబ్దాల్లో గుజరాత్ అభివృద్ధికే కాకుండా దేశవ్యాప్తంగా వికసిత్ భారత్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లే ఉద్యమంగా మారిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనను కూడా తాను సందర్శించినట్లు రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. పరిశ్రమలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), గిరిజన ఉత్పత్తులు, భారీ పరిశ్రమలు, రక్షణ రంగానికి సంబంధించిన అనేక విభాగాలు ఇందులో పాల్గొనడం సంతోషకరమన్నారు. ముఖ్యంగా రక్షణ పరిశ్రమలో జరుగుతున్న పనులు ప్రశంసనీయమని చెప్పారు. దేశంలో ప్రైవేటు పరిశ్రమలు మరింత అభివృద్ధి చెందేందుకు అనుకూల వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

### బలమైన ఆర్థిక వ్యవస్థ ఉంటేనే!

తాను రక్షణ మంత్రిగా వైబ్రంట్ గుజరాత్ సదస్సుకు రావడంపై కొందరికి సందేహాలు రావొచ్చని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అయితే ఆర్థికాభివృద్ధి, జాతీయ భద్రత రెండూ విడదీయరాని అంశాలని స్పష్టం చేశారు. బలమైన ఆర్థిక వ్యవస్థ ఉంటేనే దేశ భద్రత మరింత పటిష్ఠంగా ఉంటుందని తెలిపారు. అలాగే రక్షణ రంగం అభివృద్ధి అంటే కేవలం ఆయుధాల తయారీ మాత్రమే కాదని, దాని ద్వారా అనేక అనుబంధ పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, సాంకేతిక రంగం కూడా వేగంగా అభివృద్ధి చెందుతాయని వివరించారు.దేశంలో ఏర్పాటు చేస్తున్న రక్షణ కారిడార్లు కొత్త పరిశ్రమలకు అవకాశాలు కల్పిస్తున్నాయని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. వీటి ద్వారా తయారీ రంగం విస్తరించడంతో పాటు యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగంలో వేగంగా మార్పులు జరుగుతున్న నేపథ్యంలో భారత పరిశ్రమలు కూడా కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుని మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిస్థితులు వేగంగా మారుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రానున్న దశాబ్దాల్లో ప్రపంచ వేదికపై భారత్ పోషించే పాత్ర దేశ స్వావలంబన, సాంకేతిక సామర్థ్యం, ప్రజల సమష్టి సంకల్పంపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం అన్ని రంగాల్లో సంస్కరణలు చేపడుతోందని, పరిశ్రమలు, స్టార్టప్‌లు, రక్షణ తయారీ, సాంకేతిక రంగాలు కలిసి పనిచేస్తే భారత్ ప్రపంచంలో మరింత శక్తిమంతమైన దేశంగా ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వైబ్రంట్ గుజరాత్ వేదిక కేవలం పెట్టుబడుల సదస్సుగా మాత్రమే కాకుండా దేశ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే వేదికగా మారిందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, యువ పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నిపుణులు కలిసి పనిచేస్తే వికసిత్ భారత్ లక్ష్యాన్ని నిర్ణీత సమయంలోనే సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# రూ.2,482 కోట్ల రైతు భరోసా నిధులు విడుదల

**మొదటిపేజీ తరువాయి -** ఉండదంటూ దుష్ప్రచారం చేశారని, సాగుకు ఉచిత కరెంట్ అనేది కాంగ్రెస్ పేటెంట్ హక్కుగా రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఉచిత కరెంట్‌ను 2004లోనే వైఎస్ఆర్ మొదలు పెట్టారన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ కోసం రూ.36 వేల కోట్లు చెల్లించామని తెలిపారు. వ్యవసాయ పనిముట్ల కోసం ఏటా వెయ్యి కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. రైతుబీమా కోసం ఏటా రూ.3,500 కోట్లు చెల్లించామని చెప్పారు. వేలకోట్ల కమీషన్ల కోసం హడావుడిగా ఒక్క కాళేశ్వరం కట్టారని కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి మండిపడ్డారు.ఉమ్మడి రాష్ట్రాన్ని 19 మంది ముఖ్యమంత్రులు పాలించారని, వారు చేసిన అప్పు రూ.60 వేల కోట్లు మాత్రమేనని తెలంగాణ వచ్చాక కేసీఆర్ చేసిన అప్పు రూ.8.11 లక్షల కోట్లకు చేరిందన్నారు. అన్ని లక్షల కోట్ల అప్పుల ఊబిలో మునిగిన రాష్ట్రాన్ని తనకు అప్పగించారన్నారు. ఎన్నికల ముందు రూ.6లక్షల కోట్లు అప్పు ఉందని తాము భావించామని, పదవి చేపట్టి లెక్కలు తీస్తే గుట్టల కొద్ది అప్పులు బయటపడ్డాయన్నారు. 2023లో సీఎస్ వంటి ఐఏఎస్‌లకే 1న జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కొన్నేళ్లుగా జీతాలు వాయిదాల పద్ధతిలో వస్తున్నాయని అధికారులు తనకు చెప్పారన్నారు.రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరం అయిందని ఎద్దేవా చేశారు. బోరుకింద పంట పండితే కూడా కాళేశ్వరం మహిమ అని మోసచేశారని మండిపడ్డారు. కూలిన కాళేశ్వరం నుంచి మూడేళ్లుగా చుక్క నీరు కూడా తీసుకోలేదన్నారు. కాళేశ్వరం కూలినా ఇవాళ వరిసాగులో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. ప్రజలకు ఏం చేశారని కేసీఆర్ మళ్లీ రావాలని అనుకుంటారన్నారు. ఒక్కసారైనా రైతురుణమాఫీని పూర్తి చేశారా దళితులకు మూడెకరాల భూమి ఇచ్చారా పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు.ఊరూరికి బెల్ట్ షాప్ తెప్పి తాగుడు కల్చర్ తెచ్చారన్నారు. కేసీఆర్, మోదీ, కాంగ్రెస్ పాలనపై చర్చ పెడదామని అన్నారు. పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని మోదీ అన్నారని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు, ఇచ్చారా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బంగాల్‌లో ఉడికిన పప్పులు తెలంగాణలో ఉడకవన్నారు. అక్కడ గెలిచేందుకు బీజేపీ 15 ఏళ్లు పట్టిందని తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడానికి మరో 15 ఏళ్లు పడుతుందన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తెచ్చామన్న సీఎం మహిళలకు ఉచిత ప్రయాణం ఇస్తున్నామని ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టారని మండిపడ్డారు. మహిళలచే సోలార్ విద్యుత్ ప్లాంట్ పెట్టించి వ్యాపారులుగా చేశామన్నారు. రెండేళ్లలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, ప్రభుత్వంలో ప్రతిశాఖలో కొలువులు భర్తీ చేశామన్నారు. కేసీఆర్ మళ్లీ వస్తే చేసేదేమీ ఉండదన్నారు.

## తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు

**మొదటిపేజీ తరువాయి -** సజీవదహనమైన ఘోర ఘటనకు ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ వైఫల్యం, సిగాచి యాజమాన్య నిర్లక్ష్యం కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు.ఘటన జరిగిన రోజున హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో ఉన్నా 20 కి.మీ దూరంలోని ఘటన స్థలానికి సీఎం రేవంత్ రాకపోవడం, బాధిత కుటుంబాల కన్నీళ్లు తుడవకపోవడం హృదయవిదారకమన్నారు. విమర్శలు రావడంతో మరుసటి రోజు వచ్చారని విమర్శించారు.రేవంత్ రెడ్డి మృతదేహాల సాక్షిగా ప్రతి కుటుంబానికి రూ.1 కోటి ఇస్తానని ప్రకటించినా, ప్రభుత్వం తరపున కేవలం రూ.1 లక్ష మాత్రమే ఇచ్చింది. కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్స్యూరెన్స్, వైద్య ఖర్చులను కూడా పరిహారంలో చేర్చి మోసం చేశారని ఆరోపించారు. డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పడం, ఉద్యోగాలు ఇవ్వకపోవడం, క్షతగాత్రులకు సహాయం చేయకపోవడం దుర్మార్గమన్నారు.ఈ ఘటన సామూహిక హత్య అని, 818 నూకి అనుమతి తీసుకుని 1777 నూ నడపడం, సేఫ్టీ గార్డ్స్, ఫైర్ చీూజ, డస్ట్ కంట్రోల్ వ్యవస్థ లేకపోవడం వంటి నిర్లక్ష్యాలు విచారణలో తేలాయన్నారు. ప్రభుత్వం యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం, ఎండీని అరెస్టు చేసి వెంటనే బెయిల్‌పై విడుదల చేయడం లోపాయికారీ ఒప్పందాన్ని సూచిస్తుందని విమర్శించారు. సిగాచి డైరెక్టర్ల ఆస్తులను అటాచ్ చేసి కోటి రూపాయల పరిహారం తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. "మాట తప్పడం మీకు అలవాటే కానీ, ప్రాణాలు కోల్పోయిన పేద కార్మికుల కుటుంబాలను మోసం చేయవద్దు" అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.ం

## రేపు తెలంగాణ కేబినెట్ అత్యవసర భేటీ



**మొదటిపేజీ తరువాయి -** ఉన్న కేబినెట్ హాల్‌లో జరిగే ఈ 34వ మంత్రిమండలి భేటీకి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.కేబినెట్ సమావేశం ఖరారు కావడంతో సచివాలయంలో పరిపాలనా పరమైన హడావుడి మొదలైంది. ప్రభుత్వంలోని అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు తమ తమ శాఖలకు సంబంధించిన అజెండా అంశాలను సిద్ధం చేసే పనిలో పడ్డారు. ఈ ప్రతిపాదనలను తెలుగు అనువాదంతో సహా మధ్యాహ్నం ఒంటి గంటకల్లా సాధారణ పరిపాలన (కేబినెట్) శాఖకు పంపాలని సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ఏ శాఖలోనైనా ఎలాంటి అజెండా అంశాలు లేకపోతే.. 'నిల్' రిపోర్టునైనా సరే నిర్ణీత సమయానికి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.మరోవైపు, సమావేశం జరిగే సమయంలో ఎలాంటి సాంకేతిక లేదా పరిపాలనాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తుగా గట్టి చర్యలు చేపట్టింది. కేబినెట్ భేటీ ముగిసే వరకు ప్రభుత్వ ఉన్నతాధికారులు, కార్యదర్శులందరూ కచ్చితంగా తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. దీంతో పాటు ప్రొటోకాల్ డైరెక్టర్, హార్టికల్చర్ డైరెక్టర్, ట్రాన్స్‌లేషన్స్ డైరెక్టర్, ౧+టూ యూనిట్ మేనేజర్లు సమావేశానికి అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు.

# శేరిలింగంపల్లి జోన్‌లో డ్రైనేజీ వ్యవస్థపై జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ సమగ్ర సమీక్ష

**శేరిలింగంపల్లి,జూన్ 30 అక్షర టైమ్స్ :** ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.ఈరన్న శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ మంగళవారం సిఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కన్సల్టెంట్ ఎన్‌సిపిఇ ప్రతినిధులతో కలిసి జోన్ పరిధిలోని డ్రైనేజీ ప్యాటర్న్, ఫ్లో హైడ్రాలిక్స్‌పై ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జోన్ పరిధిలోని డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.




ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి జోన్‌లో వేగంగా జరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడం తమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్‌సిపిఇ నివేదిక ఆధారంగా తక్షణ, దీర్ఘకాలిక పనులను గుర్తించి, నిర్దేశిత కాలపరిమితిలో (టైమ్‌బౌండ్‌గా) పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్‌తో పాటు చీఫ్ ఇంజనీర్ శ్రీలక్ష్మి, సూపరింటెండింగ్ ఇంజనీర్ శంకర్, నమ్య, ఈఈ లు, ఏసీపీ లు, డిప్యూటీ ఈఈలు మరియు ఎన్‌సిపిఇ టెక్నికల్ టీమ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు:**


డ్రైనేజీ నెట్‌వర్క్ మ్యాపింగ్: జోన్‌లోని ప్రధాన, అనుబంధ నాలాల ప్రస్తుత పరిస్థితి, నీటి ప్రవాహ సామర్థ్యంపై ఎన్‌సిపిఇ సమర్పించిన సాంకేతిక నివేదికను జోనల్ కమిషనర్ నిశితంగా పరిశీలించారు. వరద ముంపు ప్రాంతాల గుర్తింపు: ప్రస్తుతం రుతుపవనాల కాలం ప్రారంభమైనందున, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. హైడ్రాలిక్ డిజైన్: ప్రస్తుత డ్రైన్ల సామర్థ్యం, నీటి ప్రవాహ వేగం, ప్రవాహానికి అడ్డుగా ఉన్న అవరోధాల తొలగింపుపై ఇంజనీరింగ్ విభాగానికి జోనల్ కమిషనర్ పలు కీలక సూచనలు చేశారు. దీర్ఘకాలిక ప్రణాళిక: భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా స్టార్మ్ వాటర్ డ్రైన్ల అభివృద్ధి, నిలిచిపోయిన మిస్సింగ్ లింక్‌ల పూర్తి కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారీని వేగవంతం చేయాలని ఎన్‌సిపిఇ ప్రతినిధులను ఆదేశించారు.





గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి, కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా


## అంగన్వాడీ సహాయకులకు ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా నియామక పత్రాల అందజేత



**ఏలేశ్వరం,జూన్ 30 అక్షర టైమ్స్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మంగళవారం అంగన్వాడీ సహాయకుల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శంఖవరం మండలంలోని శంఖవరం,డి పోలవరం,కత్తిపూడి (కె.జంగాలపేట),రాజవరం,మాసంపల్లి,ఆవెల్తి గ్రామాలతో పాటు రౌతులపూడి మండలంలోని దబ్బాది,గిన్నిలారం,ఆర్ వి పురం,రాఘవపట్నం,ఎస్ పైడిపాల, ఎన్ వి నగరం,ఎం కొత్తూరు గ్రామాలకు చెందిన అంగన్వాడీ కేంద్రాల సహాయకులకు నియామక పత్రాలను ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్,రాష్ట్ర టీఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు వెన్నా శివ,టిడిపి రాష్ట్ర కార్యదర్శి, అన్నవరం ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు పర్వత సురేష్,నియోజకవర్గ సీబీఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు,వజ్రకూటం మాజీ సర్పంచ్ కీర్తి వెంకట సుభాష్,కత్తిపూడి సొసైటీ అధ్యక్షుడు గాబు కృష్ణమూర్తి,రౌతులపూడి మండల పార్టీ అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, సిడిపివో పర్వత వెంకటలక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్స్ బి వి రజని, వి నాగ మణి, సీనియర్ అసిస్టెంట్ వై.విజయ్ కుమార్,వివిధ గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.



## 41 ఏళ్ల విశిష్ట సేవలకు ముగింపు
## ఆర్ఎస్ఐ కర్రి బొజ్జయ్య పదవీ విరమణ

**1985లో కానిస్టేబుల్‌గా చేరి ఆర్ఎస్ఐ స్థాయికి ఎదిగిన బొజ్జయ్య**

**నక్సల్ విధులు నుంచి వీఐపీ బందోబస్తు వరకు నిబద్ధతతో సేవలు**

**11 నగదు బహుమతులు,14 జీఎస్ఈలు,ప్రభుత్వ సేవా పతకంతో విశిష్ట గుర్తింపు**



**ఏలేశ్వరం,జూన్ 30 అక్షర టైమ్స్ :** పోలీసు శాఖలో నాలుగు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలు అందించిన రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఎస్ఐ) కర్రి బొజ్జయ్య మంగళవారం పదవీ విరమణ పొందారు. అడ్డతీగల మండలం మట్లపాడు గ్రామానికి చెందిన కర్రి బొజ్జయ్య 1985 మార్చి 26న ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ (ఏపీఎస్పీ) మూడో బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్,అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఆర్ఎస్ఐ),రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఎస్ఐ)గా పదోన్నతులు పొందుతూ సుమారు 41 ఏళ్లకు పైగా శాఖలో విశిష్ట సేవలందించారు.తన సుదీర్ఘ సేవా కాలంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో విధులు,శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, ప్రముఖుల బందోబస్తు వంటి కీలక బాధ్యతలను నిబద్ధత,నిజాయితీ, క్రమశిక్షణతో నిర్వర్తించి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు.ఆయన సేవలకు గుర్తింపుగా ఉన్నతాధికారుల నుంచి 11 నగదు బహుమతులు, 14 జీఎస్ఈలు,రెండు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేవా పతకాన్ని కూడా అందుకుని విశిష్ట సేవలకు గుర్తింపు పొందారు.పదవీ విరమణ సందర్భంగా సహోద్యోగులు,అధికారులు, మిత్రులు కర్రి బొజ్జయ్యను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలు,ఆనందం, సుఖశాంతులు,అష్టైశ్వర్యాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు.

## గంజాయి,డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి
## సిఐ బిఎస్ అప్పారావు,ఎస్సై లక్ష్మీకాంతం

**ప్రత్తిపాడు అఖిల్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు పోలీసులు అవగాహన**





**ఏలేశ్వరం,జూన్ 30 అక్షర టైమ్స్ :** గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత పూర్తిగా దూరంగా ఉండాలని ప్రత్తిపాడు సీఐ బి ఎస్ అప్పారావు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం సూచించారు.కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఉత్తర్వులు,పెద్దాపురం ఎస్‌డీపీవో ఏబీజీ తిలక్ ఆదేశాలతో మంగళవారం ప్రత్తిపాడులోని అఖిల్ విద్యా సంస్థల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు డ్రగ్స్,గంజాయి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని,క్షణిక ఆనందం కోసం వాటి బారిన పడితే జీవితాంతం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యంతో పాటు కుటుంబాలు,సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు.విద్యార్థులు చదువుపై దృష్టి సారించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.అఖిల్ విద్యా సంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని,డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు పోలీసు శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా,విక్రయాలు,వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1972,అత్యవసర సేవల నంబర్ 112, ప్రత్తిపాడు ఎస్సై 9440796570, సీఐ 9440796530కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల్ విద్యా సంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో వైభవంగా 'బౌండ్రి బైట్స్ విడిది అభిరుచి వంటశాల' ప్రారంభం
## రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

**స్థానిక యువతకు ఉపాధి పెరగడం శుభపరిణామం: ఎమ్మెల్యే**

**నాణ్యత,రుచికి మా ప్రథమ ప్రాధాన్యం: నిర్వాహకులు**

**మియాపూర్,జూన్ 30 అక్షర టైమ్స్ :** ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.ఈరన్న మియాపూర్ విభాగం పరిధిలోని మక్తా మహబూబ్‌పేట్ ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన 'బౌండ్రి బైట్స్ విడిది అభిరుచి వంటశాల' ఘనంగా ప్రారంభమైంది. ఈ నూతన ఆహార విభాగాన్ని పీఏసీ చైర్మన్, స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి, అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ఆయన నిర్వాహకులకు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.వ్యాపార రంగంలో దూసుకుపోతున్న మియాపూర్: అరెకపూడి గాంధీ ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ... మియాపూర్ ప్రాంతం రోజురోజుకూ వ్యాపార, వాణిజ్య రంగాలలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి నూతన వ్యాపార సంస్థల ఏర్పాటు వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. "నిర్వాహకులు కేవలం లాభాపేక్షతోనే కాకుండా, నాణ్యతకు మరియు పరిశుభ్రతకు అత్యంత



ప్రాధాన్యతనిస్తూ వినియోగదారుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని చూరగొనాలి."

**అరెకపూడి గాంధీ, పీఏసీ చైర్మన్**

**కుటుంబ సమేతంగా ఆస్వాదించేలా...**

బౌండ్రి బైట్స్ విడిది అభిరుచి వంటశాల నిర్వాహకులు మాట్లాడుతూ... తమ వద్దకు వచ్చే వినియోగదారులకు అత్యంత రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కుటుంబ సమేతంగా విచ్చేసే వారికి ఆహ్లాదకరమైన వాతావరణంలో, అన్ని రకాల అత్యాధునిక సౌకర్యాలతో దీనిని




తీర్చిదిద్దినట్లు వివరించారు.

**ఘనంగా జరిగిన కార్యక్రమం:**

ఈ వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖ రాజకీయ నాయకులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన సంస్థ ప్రారంభం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగిసిన అనంతరం విచ్చేసిన అతిథులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించి, రుచికరమైన విందును అందించారు.

## స్వదేశానికి చేరుకున్న కంబాల దంపతులకు అభిమానులు నీరాజనం..

**మధురపూడి నుంచి గోకవరం వరకు సాగిన బైక్ ర్యాలీ**

**గోకవరం,జూన్ 30 అక్షర టైమ్స్ :** అమెరికా పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకొని భారతదేశానికి తిరిగి వచ్చిన విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు,పద్మావతి దేవి గంగారత్నం దంపతులకు మంగళవారం మధురపూడి విమానాశ్రయంలో అపూర్వమైన స్వాగతం లభించింది. గత నెల 21వ తేదీన అమెరికా వెళ్లిన వారు పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకొని, భారతదేశానికి తిరిగి వచ్చారు. మంగళవారం మధురపూడి ఎయిర్ పోర్ట్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్ట్ వద్దకు రంపచోడవరం, రాజానగరం, జగ్గంపేట నియోజకవర్గాల గ్రామాల నుంచి అభిమానులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కంబాల శ్రీనివాసరావు దంపతులకు పూలమాలలు వేసి, దుశ్శాలువాలు కప్పి, గజమాలతో ఘనంగా సత్కరించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం మధురపూడి నుంచి బూరుగుపూడి, కోరుకొండ మీదగా, గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వరకు కంబాల శ్రీనివాసరావు



దంపతులను బైక్ లతో ర్యాలీగా జై కంబాల నినాదాలతో తీసుకువెళ్లారు. అడుగడుగునా అభిమానులు నీరజనాలు పట్టారు. కోరుకొండ రామసేన కార్యాలయం వద్ద వందలాది మంది మహిళలు గుమ్మడికాయలతో హారతులు పట్టారు. గోకవరం దేవిచౌక్ దుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, సీఎండీ లే అవుట్ చేరుకున్న కంబాల శ్రీనివాసరావుకీ మహిళలు, పలు గ్రామాల



ప్రజలు ఘన స్వాగతం పలికారు. మార్గంలో గ్రామ, గ్రామానికి అభిమానులు, కార్యకర్తలు, మహిళలు హారతులు పట్టి, పుష్పాలు జల్లుతూ స్వాగతం పలికారు.

## స్మశాన వాటిక స్థలం కొరకు తహశీల్దార్ రామకృష్ణకి వినతి



**గోకవరం,జూన్ 30 అక్షర టైమ్స్ :** తమ గ్రామానికి స్మశాన వాటిక స్థలం కేటాయించాలంటూ గోకవరం తహశీల్దార్ రామకృష్ణకు వినతిని అందించిన దళిత యువకులు. గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని రామ్మూర్తి పేట గ్రామానికి చెందిన దళిత యువకులు స్థానిక ఎమ్మార్వో ను సోమవారం నాడు కలసి స్మశాన వాటి స్థలం కోసం తమ గోడును వెలిబుచ్చారు. తమ గ్రామానికి ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 229/3లో ఊట కాలువలో తాతల ముత్తాతల నుండి స్మశాన వాటికను నిర్వహించుకునే వారమని, అయితే ఊట కాలవ లో నీరు ఊరడం వలన పాతి పెట్టడం కష్టమవుతుందని, అదే సర్వేనెంబర్ లో ఊర కాలవకు సంబంధించి ఊరికి దగ్గరగా వర్మీ కంపోస్ట్ ఎదురుగా ప్రభుత్వ భూమి ఉన్నదని అందులో కొంత మెరక ప్రాంతం ఉన్నదని ఆ స్థలంను దళితులైనటువంటి రామ్మూర్తి పేట స్థానికులకు కేటాయించాలని తహశీల్దార్ ను విన్నవించుకున్నారు. అందుకుగాను తాసిల్దార్ రామకృష్ణ సానుకూలంగా స్పందించారు. చనిపోయినప్పుడు గౌరవప్రదంగా దహన సంస్కారాలు నిర్వహించుకోవడం మనిషికి ఉన్న ప్రాథమిక హక్కని తమ ఊరి పక్కన ఉన్న ప్రభుత్వ భూమికి స్మశాన వాటిక స్థలం కొరకు అర్జీ పెట్టుకున్నప్పుడు సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ రామకృష్ణకు దళిత యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణుని పాలెం టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు కొంగరపు రాజు,గ్రామ తెలుగు యువత అధ్యక్షులు మేడి రాజు, చీకు శంకర్రావు, కొంగరపు పెదబాపిరాజు(నాని), తెలుగు సురేష్, చీకు చిన్నబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా
## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,తుమ్మల పాండురంగా రెడ్డి



**బీరంగూడ,జూన్ 30 అక్షర టైమ్స్ :** ప్రతినిధి రిపోర్టింగ్ ఎం వీరేష్ బీరంగూడ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ కాలనీలో సోమవారం సాయంత్రం అపార్ట్‌మెంట్‌లో జరిగిన అగ్ని ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి వీధిన పడిన బాధిత కుటుంబాన్ని మంగళవారం సాయంత్రం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పరామర్శించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న నాయకులు, ప్రమాదంలో జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బాధితులను ఓదార్చిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఈ ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం, పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రతి అపార్ట్‌మెంట్‌లో విధిగా అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను సమకూర్చుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ, ఆస్తి నష్టం జరిగిన బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. ప్రమాదం జరిగి ఇల్లు కోల్పోయిన మీకు తాను అండగా ఉంటానని, ప్రతి అడుగులోనూ తోడుగా ఉంటూ అన్ని విధాలా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, శ్రీకాంత్, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## మదీనగూడలో ఘనంగా డ్వాక్రా మహిళలకు ఉచిత చీరల పంపిణీ



**శేరిలింగంపల్లి,జూన్ 30 అక్షర టైమ్స్ :** ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.ఈరన్న మదీనగూడ డివిజన్ పరిధిలో డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ మహిళా సంక్షేమ పథకాలలో భాగంగా 237 మదీనగూడ డివిజన్ పరిధిలోని డ్వాక్రా మహిళా సభ్యులకు ఈ ఉచిత చీరలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ హాజరై, మహిళా లబ్ధిదారులకు స్వయంగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందేలా చూడటమే లక్ష్యమని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన కొనియాడారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఆర్ పి ఆశ, కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, యాదగిరి, సుదీష్, రాజు, భగత్, శ్రవణ్, వీరేందర్, గోపి, సిరీష, రవళి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరేలా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఉచిత చీరలను అందుకున్న డ్వాక్రా మహిళలు ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమీన్‌పూర్‌లో అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్‌పూర్,జూన్ 30 అక్షర టైమ్స్ :** ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.వీరేష్ బీరంగూడ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ కాలనీలో సోమవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. అపార్ట్‌మెంట్‌లో చెలరేగిన మంటల వల్ల ఆస్తి నష్టపోయి, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం సాయంత్రం పరామర్శించారు. ఘటనా స్థలానికి చేరుకున్న శాసనసభ్యులు, జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో ప్రభుత్వం, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇలాంటి ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అపార్ట్‌మెంట్ల యాజమాన్యాలు, నివాసితులు అగ్ని ప్రమాదాలను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శాసనసభ్యులు సూచించారు. భవనాల్లో విధిగా అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, శ్రీకాంత్, దుర్గా తదితర నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉప్పల్ బగాయిత్ భూ పోరాటాన్ని విజయవంతం చేయండి

## తెలంగాణ ఉద్యమకారులకు పిలుపు



మౌలాలి,**జూన్ 30 అక్షర టైమ్స్ :** ప్రతినిధి గోపగాని పాండు తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులు, అమరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అయితే రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు నేడు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 2న హైదరాబాద్‌లోని ఉప్పల్ బగాయిత్‌లో నిర్వహించే భూ పోరాటం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మౌలాలి డివిజన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మద్దాలి సాయి కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పింఛన్, ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేసి వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఈ అంశంపై జీవో విడుదల చేసి కేకే కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల ఉద్యమకారుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జూలై 2న ఉప్పల్ బగాయిత్‌లో నిర్వహించే భూ పోరాటం ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ల సాధనకు వేదిక కానుందని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, ఉద్యమ సంఘాల ప్రతినిధులు, తెలంగాణ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మద్దాలి సాయి కుమార్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి చాటిచెప్పేలా, ఉద్యమకారుల ఐక్యతను ప్రపంచానికి తెలియజేసేలా ఈ భూ పోరాట కార్యక్రమం సాగాలని, ప్రతి ఉద్యమకారుడు తన బాధ్యతగా భావించి ఉప్పల్ బగాయిత్‌కు చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యమకారుల హక్కులు సాధించే వరకు పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# కీసర మండలంలో వైద్య సౌకర్యాలు విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి సిపిఎం నాయకులు

మల్కాజ్గిరి**జూన్ 30 అక్షర టైమ్స్ :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్(వీవీజ) కీసర సర్కిల్ ,కీసర మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రైమరీ హెల్త్ సెంటర్ మరియు ప్రభుత్వ హై స్కూల్ ను సందర్శించి అక్కడి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందని సిపిఎం పార్టీ కీసర మండల కన్వీనర్ బంగారు నర్సింగ రావు తెలియజేశారు. సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి. సత్యం , సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర. అశోక్ , జి. శ్రీనివాసులు బృందం కీసర మండలంలో పర్యటించడం జరిగింది.ఈ పర్యటన సందర్భంగా కీసర మండల పరిధిలో ఉన్న కీసర ప్రైమరీ హెల్త్ సెంటర్ ను సందర్శించి ఆస్పత్రి నిర్వహణ సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.కీసర ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ , డాక్టర్" మనుజా రెడ్డి ప్రస్తుత పరిస్థితి, రోగులకు అందిస్తున్న సేవల గురించి వివరించడం జరిగింది.ఇందులో ప్రధానంగా ప్రైమరీ హెల్త్ సెంటర్కు రోజువారీగా ఓపి కి సుమారు 80 నుంచి 90 మంది రోగులు వస్తున్నారన్నారు.ఆయితే ఇక్కడ స్టాఫ్ నర్స్ తక్కువగా ఉండటం వల్ల కొంత ఇబ్బందులు ఉన్నాయన్నారు. నెలలో సుమారు 15 నుండి 20 వరకు డెలివరీలు జరుగుతున్నాయన్నారు. ఆసుపత్రి 24 గంటలు సర్వీసులో ఉన్నది. అయితే ఇక్కడ వాచ్మెన్ లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో కాస్త ఇబ్బంది అవుతుంది అన్నారు. ఆసుపత్రి పునర్నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భంగా డెలివరీలు ఇక్కడ ప్రస్తుతానికి చేయడం లేదన్నారు. డెలివరీ కేసులను మల్కాజ్గిరి జిల్లా ఆఫీసుకు లేదా ఘట్కేసర్ మండల ప్రాథమిక ఆసుపత్రికి పంపడం జరుగుతుందన్నారు. మరిన్ని మెరుగైన వైద్య సేవల కోసం ప్రభుత్వం అదనంగా స్టాఫ్ నర్స్ కేటాయించాలన్నారు. అనంతరం దీనిపై స్పందించిన పార్టీ బృందం నాయకులు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి సత్యం మాట్లాడుతూ... కీసర మండల పరిధిలో జనాభా గతం కంటే చాలా ఎక్కువ పెరిగిందని పెరిగిన జనాభా కు అనుగుణంగా మరొక ప్రైమరీ హెల్త్ సెంటర్ను సుమారు 80 వేల జనాభా ఉన్న బండ్లగూడ ప్రాంతం అహ్మద్గూడలో ఏర్పాటు చేయాలన్నారు. కీసర ప్రభుత్వ ప్రైమరీ హెల్త్ సెంటర్లో నిర్వహణ మరియు అదనపు స్టాఫ్




నర్స్ కోసం బిల్డింగ్ పునర్నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి , జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పార్టీ ఆందోళన నిర్వహిస్తుందన్నారు. అలాగే ప్రభుత్వ హైస్కూల్ను సందర్శించి అక్కడి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులకు సరిపడా టాయిలెట్లు నిర్మాణం చేయాలన్నారు మన ఊరు మనబడి కార్యక్రమంలో మొదలుపెట్టిన బాత్రూంల నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు యుద్ధ ప్రాతిపదికన విద్యార్థుల అవసరాల రీత్యా వెంటనే బాత్రూంలో నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా హిందీ భాష , సాంఘిక శాస్త్రం బోధించడానికి అదనంగా క్వాలిఫైడ్ టీచర్ ను కేటాయించాలి. నేటి విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక విద్యను అందించడానికి కంప్యూటర్ టీచర్ ను కూడా నియమించాలన్నారు. విద్యార్థులకు, స్కూలు అవసరాలరీత్యా బోరుబావిని ఏర్పాటు చేయాలి. నాణ్యమైన త్రాగునీరు అందించాలి. విద్యార్థుల ఆరోగ్య రీత్యా ఆర్వో ప్యూరిఫై వాటర్ ప్లాంటును ఏర్పాటు చేయాలి. ప్రైమరీ మరియు హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకం పరిశీలించడం జరిగింది. మెనూ ప్రకారము విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలన్నారు. కీసర మండలంలోనీ ప్రజానీకానికి విద్య - వైద్యం మెరుగైన సేవలు అందించే విధంగా సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వము చొరవ తీసుకొని మెరుగైన మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేకమైన నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన ఖర్చు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిహెచ్ అశోక్ , ప్రవీణ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తమ సమస్యలు పరిష్కరించాలని

# అంగన్వాడి సిబ్బంది ఆందోళన



కావలి,**జూన్ 30 అక్షర టైమ్స్ :** దీర్ఘకాలికంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని మంగళవారం అంగనవాడి సిబ్బంది ఐసిడిఎస్ ఆఫీసు వద్ద ఆందోళన కార్యక్రమం సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో చేపట్టారు. సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ఐ.సి.డి.ఎస్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయినప్పటికీ నేటికీ అంగనవాడిలను ప్రభుత్వాలు కార్మికులుగా గుర్తించలేదని 2022లో సుప్రీంకోర్టు అంగనవాడి లకు గ్రాడ్యుటీ అమలు చేయాలని చెప్పినప్పటికీ నేటికీ అమలు కాలేదని రాష్ట్రంలో 2019 నుండి అంగనవాడీలకు వేతనాలు పెరగలేదని 42 రోజుల చారిత్రక సమ్మె సందర్భంగా 2024 జులై నెలలో అంగన్వాడి ల వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం దాన్ని అమలు చేయడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నవ చేతన యాప్ వలన అంగనవాడీలకు పనిభారం పెరిగినందున మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఈ నేపథ్యంలో అంగనవాడిలకు 26 వేల రూపాయలు జీతం వ్వాలని, పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు అమలు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పని భారం పెంచే నవచేతన యాప్ ను రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న టీఏ బిల్లు లు వెంటనే ఇవ్వాలని ఇలా మరికొన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జూలై నెల 10వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ఆందోళనలో అంగనవాడీలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పోరాటాల ద్వారానే ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి సమస్యలు పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కే సుభాషిని, ఏ జయంతి, కే రఘురావమ్మ, విజయలత, హిమబిందు, కే కళావతి, పెంచలమ్మ, రఘు రామమ్మ తో పాటు అంగనవాడి వర్కర్లు పాల్గొన్నారు.


# గిద్దలూరు - మైదుకూరు బస్సు ని కొనసాగించండి



గిద్దలూరు,**జూన్ 30 అక్షర టైమ్స్ :** గిద్దలూరు -మైదుకూరు బస్సు ప్రతి రోజు ఏప్రిల్ వరకు ఉదయం 7.30 కి గిద్దలూరు డిపో నుంచి బయలు దేరి పది నరకు మైదుకూరు కి పోయేది. జూన్ నుంచి ఏడు నరకి నడిచే బస్సు రద్దు చేయడం జరిగింది.ఈ బస్సు లో ప్రతి రోజు దాదాపు పదుల సంఖ్యలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉపాధ్యాయులు మరియు స్టాఫ్ నర్సులు గిద్దలూరు మండలం, సంజీరావు పేట కలసపాడు, రామాపురం నర్సాపురం లో పీహెచ్సీలలో విధులు నిర్వహిస్తున్నారు. అలాగే దాదాపు 30 మంది విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు వెళు తున్నారు.ఈ ఏడున్నరకు నడిచే బస్సులు రద్దు చేయడం వల్ల ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉపాధ్యాయులు స్టాఫ్ నర్స్ విద్యార్థులు విధులకు సరి అయిన సమయానికి పోలేక పోతున్నాము అని తెలిపారు.హైదరాబాదు నుంచి వచ్చే ప్రయాణికులు గిద్దలూరు లో దిగుతారు.గిద్దలూరు నుంచి మైదుకూరు వరకు ఈ ఏడున్నర బస్సు లేకపోవడం వల్ల ఆటోలలో ప్రయాణిస్తున్నారు.ఈ ఆటో లు కూడా కలసపాడు వరకే పోతాయి.ఈ బస్సు ను కొనసాగించాలి అని ప్రయాణికులు కూడా కోరుతున్నారు.ఉపాధ్యాయులు గిద్దలూరు డిఎంని కలిసి ఒక లెటర్ రాసి ఇవ్వడం జరిగింది గిద్దలూరు గిత్తలూరు డిఎం 7:30 బస్సును కొనసాగించలేమని బస్సు ల కొరత ఉంది అన్నారు అని ఉద్యోగులు తెలిపారు.

## దేశంలో 78 శాతానికి చేరిన రుతుపవనాల లోటు

# వారం రోజులు భారీ వర్షాలు: ఐఎండీ



ఇందులో 64 శాతం లోటు కేటగిరీలో ఉండగా, మరో 14 శాతం భారీ లోటుగా వర్గీకరించిన ఐఎండీ

దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నప్పటికీ అనుకున్న స్థాయిలో అవి విస్తరించలేదని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) వెల్లడించింది. దేశంలోని 78శాతం భౌగోళిక ప్రాంతంలో రుతుపవనాల లోటు ఉందని, ఆయా ప్రాంతాల్లో ఇంకా సాధారణం కంటే తక్కువ వర్షపాతమే నమోదైనట్లు పేర్కొంది. ఈ లోటును ఐఎండీ రెండు వర్గాలుగా వర్గీకరించింది. అందులో 64 శాతం సాధారణ లోటు కేటగిరీలో ఉండగా, మరో 14 శాతం భారీ లోటుగా స్పష్టం చేసింది. ఇదే పరిస్థితి జూలై వరకు కొనసాగితే ఖరీఫ్ సాగు, జలాశయాల మట్టాలు, నీటి లభ్యతపై ఆందోళన వ్యక్తం చేసింది. వర్షపాతం లోటు ఉన్నప్పటికీ, నైరుతి రుతుపవనాలు మరింత చురుగ్గానే కదులుతున్నాయని ఐఎండీ తెలిపింది. రాబోయే వారంలో పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు, ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. అక్కడక్కడా గాలి వేగం గంటకు 70 కిలోమీటర్ల వరకు చేరవచ్చని చెప్పింది. జులై 6 వరకు పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. రాబోయే కొద్ది రోజుల్లో గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, బిహార్, ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, లద్ధాఖ్, ఆగ్నేయ రాజస్థాన్‌లోని మిగిలిన ప్రాంతాల్లోకి రుతుపవనాలు ప్రవేశించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది.

ఇలానే కొనసాగితే ఇబ్బందులే

రుతుపవనాలు స్థిరంగా ముందుకు సాగుతున్నప్పటికీ, ముఖ్యంగా ఖరీఫ్ విత్తనాలు నాటే కాలం కొనసాగుతున్నందున, ఈ వర్షపాత లోటు నిపుణులను ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా ఇది జూలై వరకు కొనసాగితే మరింత ఆందోళనకరమని పర్యావరణవేత్త రాజేష్ పాల్ అభిప్రాయపడ్డారు. దీర్ఘకాలం పాటు వర్షపాత లోటు కొనసాగితే ఖరీఫ్ పంటల విత్తనాలు నాటడం ఆలస్యం కావచ్చని, ఫలితంగా విత్తనాల మొలకశక్తిపై ప్రభావం పడవచ్చని అన్నారు. దీంతో నేలలో తేమ తగ్గి, రైతులు నీటిపారుదలపై మరింత ఆధారపడాల్సి వస్తుందని అన్నారు. అయితే, భారతదేశపు రుతుపవన వర్షపాతంలో అధిక భాగం జూలై, ఆగస్టు నెలల్లోనే కురుస్తుందని, మొత్తం రుతుపవనాల పనితీరు ఈ కీలకమైన నెలల్లోని వర్షపాతంపైనే ఆధారపడి ఉంటుందని ఆయన తెలిపారు.

నైరుతి రుతుపవనాలు మరింత చురుకుగా మారాయని, రాబోయే వారంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులు మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) తెలిపింది. దిల్లీ-ఎన్‌సిఆర్, ఉత్తర ప్రదేశ్, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళ, తమిళనాడుతో సహా పలు రాష్ట్రాల్లో రాబోయే కొద్ది రోజుల్లో విస్తారంగా వర్షాలు, ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. దేశంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండగా, దిల్లీ ఇంకా నైరుతి రుతుపవనాల పూర్తి రాక కోసం ఎదురుచూస్తున్నాయి. గత కొన్ని రోజులుగా రాజధానిలో అక్కడక్కడా మాత్రమే వర్షాలు కురుస్తున్నాయి.

దక్షిణ భారతదేశంలో చురుకుగా రుతుపవనాలు

ఈ వారం దక్షిణ భారతదేశం అంతటా చురుకైన రుతుపవన పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. కేరళ, తెలంగాణ, కోస్తా కర్ణాటక, ఉత్తర కర్ణాటక, దక్షిణ కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఇంకా చాలా దక్షిణ రాష్ట్రాల్లో ఉరుములతో కూడిన మెరుపులు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. రాబోయే కొద్ది రోజుల్లో కర్ణాటక, దాని పరిసర ప్రాంతాలలో బలమైన గాలులు వీస్తాయని, అక్కడక్కడా అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కాగా, భారీ, ఉరుములతో కూడిన వర్షాల హెచ్చరికలు ఉన్న ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఇళ్లలోనే ఉండాలని ×వీణ సూచించింది. నీటితో నిండిన రోడ్లు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, నదులు, లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉండాలని నివాసితులను కోరారు. ఉరుములతో కూడిన వర్షాల సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని చెప్పింది.


## సిగాచీ దుర్ఘటన మృతులకు నివాళులర్పించిన బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి




పటాన్చెరు పాశమైలారం,**జూన్ 30 అక్షర టైమ్స్ :** ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.వీరేష్ సిగాచీ పరిశ్రమలో జరిగిన ఘోర దుర్ఘటనకు నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా, పాశమైలారం బీపీఎల్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి దుర్ఘటనలో మృతిచెందిన కార్మికులకు పూలవ నాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, సిగాచీ బాధితులతో కలిసి నిర్వహించాల్సిన సంస్మరణ సభకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి నిరాకరించడం ప్రజాస్వామ్య విరుద్ధమని, ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ ఇస్నాపూర్ కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## బీరంగూడలో అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాణిక్ యాదవ్





పటాన్‌చెరు,**జూన్ 30 అక్షర టైమ్స్ :** ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.వీరేష్ బీరంగూడ డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డిపేట్, దుర్గా నగర్ కాలనీలో సోమవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక భార్గవి అపార్ట్‌మెంట్‌లో జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఇంట్లోని విలువైన గృహోపకరణాలు, సామాగ్రి పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న బీఆర్ఎస్ నాయకుడు మాణిక్ యాదవ్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, అగ్నిప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటానని, అన్ని విధాలుగా ఆదుకుంటామని మాణిక్ యాదవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బీరంగూడ పాఠశాల ఎస్‌జీటీ


# జయశ్రీ పదవీ విరమణ సభలో ఎడ్ల రమేష్






పటాన్‌చెరు,**జూన్ 30 అక్షర టైమ్స్ :** ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.వీరేష్ బీరంగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎస్‌జీటీ ఉపాధ్యాయురాలు కొలుగూరి జయశ్రీ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎడ్ల రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడుతూ, విద్యాబోధనలో జయశ్రీ చూపిన అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తికి ఆమె వన్నె తెచ్చారని ఆయన ప్రశంసించారు.

## సిగాచీ మృతుల కుటుంబాలకు ఇచ్చిన కోటి రూపాయల హామీ ఏది.? గూడెం మహిపాల్ రెడ్డి




పటాన్చెరు,**జూన్ 30 అక్షర టైమ్స్ :** ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.వీరేష్ సిగాచీ పరిశ్రమ ప్రమాద మృతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత బాధ్యతారాహిత్యమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రమాదం జరిగి ఏడాది పూర్తయినా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించిన కోటి రూపాయల నష్టపరిహారం ఎందుకు చెల్లించడం లేదని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. పటాన్చెరు బిపిఎల్ చౌరస్తాలో సిగాచీ ప్రమాద మృతులకు నిర్వహించిన నివాళి కార్యక్రమంలో గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి హోదాలో ఇచ్చిన హామీని అమలు చేయకుండా, బాధితుల కన్నీళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు" అని విమర్శించారు. పరిశ్రమ యాజమాన్యానికి బంటులా వ్యవహరిస్తూ, మృతుల కుటుంబాలకు రావాల్సిన పరిహారాన్ని ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కార్మికుల ప్రాణాలంటే ఈ ప్రభుత్వానికి లెక్కలేదా అని ప్రశ్నించారు. తక్షణమే హామీని అమలు చేసి, బాధితులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. బాధిత కుటుంబాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

## తాటిపర్తిలో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు



పొదలకూరు,**జూన్ 30 అక్షర టైమ్స్ :** రిపోర్టర్ ఆనంద్ పొదలకూరు మండల పరిధిలోని తాటిపర్తి గ్రామంలో ఉన్న ఎరువుల దుకాణాలపై మంగళవారం విజిలెన్స్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతులకు సరఫరా చేస్తున్న ఎరువుల నిల్వలు, విక్రయాల వివరాలు మరియు ప్రభుత్వ నిబంధనల అమలును పరిశీలించేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. తనిఖీల సందర్భంగా దుకాణాల స్టాక్ రిజిస్టర్లు, డీబీటీ నమోదులు, ఏపీఏఐఎంఎస్ ఆన్‌లైన్ రికార్డులను పరిశీలించారు. పరిశీలనలో పలు వ్యత్యాసాలు బయటపడినట్లు అధికారులు వెల్లడించారు.తాటిపర్తిలోని చైతన్య ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో 34.60 టన్నుల ఎరువుల స్టాక్ వ్యత్యాసం గుర్తించారు. దీనికి సంబంధించిన ఎరువుల విలువ రూ.9,84,190గా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అలాగే బాలాజీ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో 76.515 టన్నుల ఎరువుల స్టాక్ వ్యత్యాసం గుర్తించి, రూ.9,13,090 విలువైన ఎరువుల నిల్వలను సీజ్ చేశారు.నిబంధనల ఉల్లంఘన నేపథ్యంలో సంబంధిత దుకాణాలపై ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం 6-ఎ కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. రైతులకు సరఫరా చేసే ఎరువుల విషయంలో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీలలో వ్యవసాయ అధికారి వేణుగోపాల్, మండల వ్యవసాయ అధికారి వి. ప్రతాప్, సీఐ సుభాని తదితరులు పాల్గొన్నారు.

అక్షర టైమ్స్

# నేటి తరానికి గ్రంథాలయాల ప్రాధాన్యత చాటిచెప్పేలా యాత్ర

'గ్రంథాలయాల సందర్శన యాత్ర' కు రచయితల సంఘం శ్రీకారం - 1953లో ఏర్పాటైన ఠాగూర్ గ్రంథాలయాన్ని సందర్శించిన యాత్రికులు - వందేళ్ల చరిత్ర వేలాది పుస్తకాలు ఒకప్పుడు గ్రంథాలయం అంటే అదో విజ్ఞాన భాండాగారం. కానీ స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియా పుణ్యమా అని యువతలో పుస్తక పఠనం క్రమంగా కనుమరుగవుతోంది. గ్రంథాలయాల ప్రాధాన్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేందుకు ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం నడుంబిగించింది. 'గ్రంథాలయాల సందర్శన యాత్ర' ద్వారా వాటి విలువను చాటిచెప్పేలా చేస్తోంది.గ్రంథాలయాల ప్రాముఖ్యత: గతాన్ని అవలోకనం చేసుకోవాలన్నా, మహనీయుల స్ఫూర్తిని ఒడిసిపట్టుకోవాలన్నా పుస్తకమే సరైన మార్గదర్శి. అలాంటి అక్షర నిధులను పదిలంగా కాపాడుతున్న గ్రంథాలయాలు సమాజానికి అమూల్యమైన సంపద. వీటి విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం 'గ్రంథాలయాల సందర్శన యాత్ర'కు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా విజయవాడలోని వందేళ్ల చరిత్ర గల రామ్మోహన, హనుమంతరాయ, సర్వోత్తమ గ్రంథాలయాలతో పాటు ఠాగూర్ గ్రంథాలయాలను వారు సందర్శించారు. 1953లో ఏర్పాటైన ఠాగూర్ గ్రంథాలయం ఈ యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దశాబ్దాలుగా వేలాది పుస్తకాలను భద్రపరుస్తూ నేటికీ విజ్ఞాన కేంద్రంగా అలరారుతోంది. అరుదైన గ్రంథాలు, పాత పత్రికలు, ప్రముఖుల రచనలు ఇక్కడ కొలువుదీరాయి. వేల రూపాయలు వెచ్చించి ప్రైవేటు స్టడీహాళ్లకు వెళ్లే బదులు గ్రంథాలయాల్లోని ఉచిత సదుపాయాలను సద్వినియోగం చేసుకోవచ్చని నిర్వాహకులు సూచిస్తున్నారు.'ప్రతిరోజూ 200 మంది వరకు విద్యార్థులు ఈ గ్రంథాలయాన్ని సందర్శిస్తారు. పిల్లల నుంచి పెద్దల వరకు, అందరికీ కావాల్సిన పుస్తకాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ఈ గ్రంథాలయాన్ని ప్రధానంగా పేద కుటుంబాల పిల్లలు ఉపయోగిస్తారు, వీరు పోటీ పరీక్షల అధ్యయనాని కూడా వినియోగించుకుంటారు. ఉచిత ఇంటర్నెట్ సదుపాయం కూడా కల్పించాం. ఇది వారి చదువులకు, పరీక్షలకు సిద్ధమవడానికి ఎంతో



ప్రయోజనకరంగా ఉంటుంది. గతంలో ఇక్కడ చదువుకున్న సుమారు 30 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారు. త్వరలో కొత్త నియామక ప్రకటనలు రానుండటంతో, విద్యార్థులు మళ్లీ ఆశతో ఇక్కడికి వస్తున్నారు. అయితే ప్రస్తుత భవనం ఎక్కువ మంది వినియోగదారులకు సరిపోవడం లేదు. పై అంతస్తులో స్టడీ హాల్స్ నిర్మించడం వల్ల అందరికీ కొంత సౌకర్యవంతంగా ఉంది. ప్రభుత్వం ఈ విషయంలో చర్యలు తీసుకుంటే చాలా బాగుంటుంది.' - రమాదేవి, ఠాగూర్ గ్రంథాలయం ఇంఛార్జిపుస్తకాలతో స్నేహం: గ్రంథాలయాలు భావితరాలకు మార్గదర్శకాలని సందర్శకులు, రచయితలు అన్నారు. ఇంటర్‌నెట్‌లో కేవలం సమాచారం మాత్రమే దొరుకుతుందని, మనిషికి ఆలోచించే శక్తినిచ్చేది పుస్తకమేనని స్పష్టం చేశారు. యువత పుస్తకాలతో స్నేహం చేయాలని విద్యావేత్తలు సూచించారు. విద్యాసంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు కొత్త పుస్తకాలను పరిచయం చేయాలని రచయితలు అభిప్రాయపడ్డారు.'ఈ పుస్తకాలను ఎక్కువగా 50 లేదా 60 ఏళ్లు పైబడిన వారే చదువుతుంటారు. యువతరం 'చూసే సంస్కృతి'కి అలవాటు పడి, 'పుస్తక సంస్కృతి'ని మర్చిపోతోంది. కవులు దీనిని ఎంత చక్కగా చెప్పారంటే సెల్‌ఫోన్ కోసం తల దించుకుంటే అది మిమ్మల్ని తల దించుకునేలా చేస్తుంది. కానీ పుస్తకం కోసం తల దించుకుంటే అది మిమ్మల్ని తల ఎత్తుకుని నిలబడేలా చేస్తుంది. పుస్తకానికి,సెల్‌ఫోన్‌కు మధ్య ఉన్న తేడా అదే.' -ప్రముఖ పుస్తక రచయిత.

# ప్రభుత్వంతో పనిచేయడానికి మేమిక్కడ లేం

**వీడ్కోలు సభలో జస్టిస్ రఘునందన్ రావు**

**ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ రావు రఘునందన్ రావు పదవీ విరమణ**

**ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి తాము లేమని వీడ్కోలు సభలో స్పష్టీకరణ**

**నిస్సహాయులకు, అణగారిన వర్గాలకు హైకోర్టే మొదటి, చివరి ఆశ్రయమని ఉద్ఘాటన**

**ఆరున్నరేళ్ల పదవీకాలంలో దాదాపు 25,000 కేసులు పరిష్కరించిన ఘనత**

**ఈ-ఫైలింగ్, వర్చువల్ కోర్టుల వ్యవస్థను పటిష్ఠం చేయడంలో కీలకపాత్ర**




"ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికో, సహకరించడానికో న్యాయమూర్తులుగా మేము ఇక్కడ లేము. చట్టబద్ధమైన పాలన అమలయ్యేలా చూడటం, పౌరుల హక్కులను ప్రభుత్వం ఉల్లంఘించకుండా కాపాడటమే మా బాధ్యత" అని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్ రావు స్పష్టం చేశారు. ఆరున్నరేళ్ల పాటు హైకోర్టు న్యాయమూర్తిగా విశేష సేవలందించిన ఆయన, సోమవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు మొదటి కోర్టు హాలులో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన భావోద్వేగ ప్రసంగం చేశారు.జనవరి 13, 2020న న్యాయమూర్తిగా ప్రమాణం చేసిన నాటి నుంచి రాజ్యాంగానికి కట్టుబడి పనిచేశానని జస్టిస్ రఘునందన్ రావు తెలిపారు. తన పదవీకాలంలో దాదాపు 25,000 కేసులు పరిష్కరించినట్లు పేర్కొన్నారు. "ఒకప్పుడు ధనవంతుల తరఫున వాదించే న్యాయవాదిగా ఉన్న నాకు, న్యాయమూర్తి అయ్యాకే నిస్సహాయుల కష్టాలు తెలిశాయి. ఆస్తి, స్వేచ్ఛ హక్కుల కోసం పోరాడే అణగారిన వర్గాలకు హైకోర్టే మొదటి, చివరి ఆశ్రయం. అటువంటి వారి పిలుపునకు ప్రతీసారి స్పందించినప్పుడే న్యాయమూర్తుల గౌరవం నిలబడుతుంది" అని ఆయన ఉద్ఘాటించారు. ఈ సూత్రం ప్రకారమే నడుచుకున్నానని, అందుకు ఏ క్షణంలోనూ చింతించలేదని అన్నారు.కంప్యూటరైజేషన్ కమిటీ ఛైర్మన్‌గా, జస్టిస్ రఘునందన్ రావు ఈ-ఫైలింగ్, వర్చువల్ కోర్టుల వ్యవస్థను పటిష్ఠం చేయడంలో కీలక పాత్ర పోషించారు. దీనివల్ల న్యాయం సామాన్యులకు మరింత చేరువైందని పలువురు వక్తలు కొనియాడారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఇతర న్యాయవాద సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ.. జస్టిస్ రఘునందన్ రావు నిజాయతీ, పనితీరు, అందరి పట్ల చూపిన గౌరవం ఆదర్శనీయమని ప్రశంసించారు. ఆయన ఇచ్చిన తీర్పులు న్యాయశాస్త్రానికి మార్గదర్శకాలుగా నిలుస్తాయన్నారు.ఈ సందర్భంగా జస్టిస్ రఘునందన్ రావు తన ఎదుగుదలకు కారణమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన వృత్తి బాధ్యతల కోసం హైదరాబాద్ నుంచి విజయవాడకు వచ్చి, తన కెరీర్‌ను సైతం పక్కన పెట్టిన తన భార్య రజతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తన కార్యదర్శులు, కోర్టు సిబ్బంది, డ్రైవర్, ఇంటి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరినీ పేరుపేరునా స్మరించుకున్నారు.గత రెండేళ్లుగా ఏపీ హైకోర్టు 100 శాతానికి పైగా కేసుల పరిష్కార రేటును సాధించిందని, దేశంలోనే న్యాయవ్యవస్థ పనితీరులో రెండో స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. "ఈ గ్రహం మీద మనమంతా సందర్శకులం. ఇతరుల సంతోషానికి మనం తోడ్పడినప్పుడే జీవితానికి నిజమైన అర్థం లభిస్తుంది" అన్న దలైలామా మాటలను ఉటంకిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

# ఇళ్లకు తాళాలు - ఫోన్ చేసినా అందుబాటులోకి రారు

**పత్రాల పంపిణీలో బీఎల్ వోలకు సమస్యలు**



ఎన్యుమరేషన్ పత్రాలు ఓటర్లకు చేర్చేందుకు బీఎల్‌వోల తంటాలు - ఇళ్లకు తాళాలు, వలసలు, మారిన చిరునామాలతో తీవ్ర ఇబ్బందులు - కలవరపెడుతోన్న 2002 జాబితాలోని తప్పులు, అక్షర దోషాలుఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సర్‌లో అప్పుడే సమస్యలు మొదలయ్యాయి. ఎన్యుమరేషన్ పత్రాలు ఓటర్ల వరకూ చేర్చేందుకు బీఎల్?వోలు తంటాలు పడుతున్నారు. ఇళ్లకు తాళాలు, వలసలు, మారిన చిరునామాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో తమ ఎన్యుమరేషన్ పత్రాలు ఎక్కడికి వచ్చాయో తెలియక కొంతమంది ఓటర్లు గందరగోళానికి గురవుతున్నారు. 2002 జాబితాలో ఇంటి పేర్లు, వ్యక్తుల పేర్లు సహా ఇతర సమాచారంలో దొర్లిన తప్పులు సైతం ఓటర్లను తీవ్రంగా కలవరపెడుతున్నాయి.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సర్ ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోంది. కరీంనగర్‌లో 1,338, పెద్దపల్లిలో 845, జగిత్యాలలో 785, సిరిసిల్లలో 549 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీలో సమస్యలు మొదలయ్యాయి. పత్రాలను పంపిణీ చేసేందుకు బూత్ స్థాయి అధికారులు తంటాలు పడాల్సి వస్తోంది. ముఖ్యంగా తాళాలు వేసిన ఇళ్లు, వలస వెళ్లడం, ఉద్యోగాల కోసం వేరే ప్రాంతాల్లో ఉండటం, అనారోగ్యం, శుభకార్యాలు వంటి కారణాలు ప్రధాన సమస్యగా మారాయి. ఇంటికి ఎన్నిసార్లు వెళ్లినా, ఫోన్ చేసి పత్రాలు తీసుకెళ్లమని చెప్పినా కొంతమంది స్పందించడం లేదని బీఎల్‌వోలు వాపోతున్నారు. శాసనసభ ఎన్నికల్లో ఏ ఇంటి వద్ద ఓటు నమోదై ఉంటే ఆ ఇంటికే ఎన్యుమరేషన్ పత్రాలు వస్తున్నాయి. అద్దె ఇళ్లలో ఉండే వాళ్లు ఇల్లు మారినా, ప్రాంతం మారినా, వలస వెళ్లినా ఎన్యుమరేషన్ పత్రాలు వచ్చినట్లుగా వారికి సమాచారం ఉండటం లేదు. శాశ్వతంగా వెళ్లిపోయినట్లు నమోదు చేసి బీఎల్ వోలు మమ అనిపిస్తున్నారు.ఓటర్స్ ఆధార్ కార్డు కానీ, ఏవైనా వివరాలు అప్‌డేట్ చేసి వాటిని బీఎల్‌వో యాప్‌లో అప్‌లోడ్ చేస్తాం. ఒక్కటికి మూడుసార్లు చెక్ చేసిన తర్వాతే ఆన్ లైన్ పత్రాలు తీసుకోవడం జరుగుతోంది" - మమత, పర్యవేక్షణాధికారిమూడుసార్లు ఇంటికి వెళ్లినా కూడా ఎవరూ లేరు. హైదరాబాద్? వెళ్లారని, వాళ్లు 20 రోజుల వరకు రారని చుట్టుపక్కల వారు చెబుతున్నారు. ఫోన్ చేస్తే కూడా లిఫ్ట్ చేయడం లేదు. 24 వరకు డోర్? లాక్ ఉంటే కష్టం అవుతుంది. కాల్ చేసైనా వారి వివరాలు తెలుసుకొని వాళ్ల ఫోన్ ద్వారా కనుక్కొని మేం పత్రాలు నింపడానికి ప్రయత్నిస్తాం" - శ్యామల, బీఎల్ వో కరీంనగర్గందరగోళంలో ఓటర్లు : ఎన్యుమరేషన్ పత్రాలు అందిన ఓటర్లు సైతం వాటిని నింపేందుకు గందరగోళానికి గురవుతున్నారు. ఆన్‌లైన్‌లో ఎన్యుమరేషన్ పత్రాలు నింపే అవకాశం ఉన్నా, ఆధార్‌లో ఉన్న వివరాలతో సరిపోలితేనే వెబ్‌సైట్‌లో వివరాలు తీసుకుంటోంది. కొందరికి అలా లేకపోవడంతో ఆన్‌లైన్‌లో ఎన్యుమరేషన్ పత్రాలు నమోదు చేసే అవకాశం లేకుండా పోతోంది. 2002లో ఓటరు వివరాలు, సర్ సమాచారం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంది. కానీ ఓటర్లలో ఎక్కువ మంది నిరక్షరాస్యులు, ఇంటర్‌నెట్, సెల్‌ఫోన్ వినియోగించలేని వాళ్లే అధికంగా ఉన్నారు. వారికి 2002లో సర్ వివరాలు తెలియడం లేదు. అప్పటి నియోజకవర్గం, పోలింగ్ బూత్ నెంబర్, సెక్షన్, ఓటరు క్రమ సంఖ్య, పేరు, బంధుత్వం, బంధువు వివరాలు తెలియడం లేదు.ఎన్యుమరేషన్ పత్రాలు ఎవరూ నింపడం లేదు : ఎన్యుమరేషన్ పత్రాలు అందరూ తీసుకుంటున్నారే గానీ ఎవరూ నింపడం లేదు. మళ్లీ బీఎల్‌వోలు వచ్చినప్పుడు వారితోనే పూర్తి చేయిద్దామన్న భావనతో అలాగే పెడుతున్నారు. 2002 సర్ సమాచారాన్ని ఆఫ్‌లైన్‌లో ప్రతి బూతు వద్ద అందుబాటులో ఉంచాలనే డిమాండ్ ప్రధానంగా వినిపిస్తోంది. 2002లో సర్ సమాచారంతో ప్రస్తుత ఓటరు సమాచారం సరిపోలడం లేదు. అక్షర దోషాలు, పేర్లలో తప్పులు విపరీతంగా ఉన్నాయి. అలాంటి వాళ్లంతా తమ ఎన్యుమరేషన్ ఎలా పూర్తి చేయాలో తెలియక గందరగోళ పడుతున్నారు. జూన్ 24 వరకూ ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి కానుంది. ఈలోపు మరిన్ని సమస్యలు వెలుగులోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# ఆంధ్రప్రదేశ్‌కు 'అడిడాస్' బ్రాండ్

**దేశంలో తొలి యూనిట్ కుప్పంలోనే**

తమిళనాడును కాదని ఏపీకి - 'అడిడాస్' బ్రాండ్? సంస్థకు బూట్లు (షూస్) తయారు చేసి సరఫరా చేస్తున్న ప్రధాన భాగస్వామి హ్వాసెంగ్ కంపెనీ యూనిట్ మన రాష్ట్రంలో 'అడిడాస్' బ్రాండ్? తెలియనివారుండరు. ఈ సంస్థకు బూట్లు (షూస్) తయారు చేసి సరఫరా చేయడంలో హ్వాసెంగ్ కంపెనీ ప్రధాన భాగస్వామిగా ఉంది. ఇది ఇప్పుడు మన దేశంలో తొలి యూనిట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. వియత్నాం, దక్షిణ కొరియా, తైవాన్, చైనా, ఇండోనేసియా తర్వాత ఇక్కడే పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. అయితే దేశంలో ఏర్పాటు చెయ్యనున్న తొలి యూనిట్ కావడంతో దీన్ని తమిళనాడులోనే ఏర్పాటయ్యేలా ఆ రాష్ట్ర ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేసింది.కుప్పంలో యూనిట్: గత సంవత్సరం ఆగస్టులో నాన్ - లెదర్ స్పోర్ట్స్ షూస్ ప్లాంటు ఏర్పాటుకు ఒప్పందం కూడా కుదుర్చుకుంది. తూత్తుకుడి జిల్లాలో ప్లాంటు నెలకొల్పాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం, సింగిల్ డెస్క్ విధానంలో ప్రభుత్వం వేగంగా అనుమతులు ఇస్తుండడం, అవసరమైన రాయితీలు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందని కంపెనీ తెలుసుకుంది. ప్రభుత్వం సైతం సంప్రదింపులు జరపడంతో ఆ సంస్థ ఏపీలో పెట్టుబడికి అంగీకారం తెలిపింది. సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తోన్న కుప్పంలో యూనిట్ స్థాపించాలని కోరగా సుముఖత వ్యక్తం చేసింది.ఏపీ నుంచి విదేశాలకు ఎగుమతి: గుడుపల్లె మండలం పొగురుపల్లెలో 100 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. హ్వాసెంగ్ సంస్థ మూడు విడతల్లో రూ.898 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 17,465 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కుప్పంలో భారీగా పెట్టుబడులు వచ్చినా ఇంత పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించే సంస్థ రాలేదు. ప్రధానంగా మహిళలకు ఈ యూనిట్‌లో ఎక్కువగా ఉద్యోగాలు వచ్చే అవకాశముంది. ఈ ప్లాంటు నుంచి ఏడాదికి 20 లక్షల జతల బూట్లు ఉత్పత్తి చేయనున్నారు. ఇక్కడి నుంచి విదేశాలకు వీటిని అధికంగా ఎగుమతి చేయనున్నారు. జులై 3 లేదా 4న యూనిట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆ సంస్థ ప్రతినిధులు పొగురుపల్లెలో శంకుస్థాపన చేయనున్నారు. ఈ కంపెనీతో పాటు మరికొన్ని సంస్థలకూ సీఎం భూమిపూజ చేస్తారు.

# ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్ దారులకు గుడ్‌న్యూస్

**మరో రూ.2 వేల కోట్లు బకాయిలు విడుదల**

ఉద్యోగులు, పింఛన్‌దారుల బకాయిలు విడుదల చేసిన సర్కారు - మరో రూ.2 వేల కోట్ల విడుదల చేస్తూ ఆర్థికశాఖ ఉత్తర్వులు - గత నెల 29న మొదటి విడతగా రూ.2వేల కోట్లు విడుదల ఉద్యోగులు, పింఛనుదారుల బకాయిల చెల్లింపు నిమిత్తం ఆర్థిక శాఖ మరో రూ.2 వేల కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 29న మొదటి విడతలో రూ.2 వేల కోట్లు విడుదల చేసిన తర్వాత, ఈ నెల అదే తేదీన అంతే విడుదల చేసింది. దీంతో మొత్తం విడుదలైన నిధుల విలువ రూ.4 వేల కోట్లకు చేరింది. ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ఈ చర్య మరోసారి రుజువు చేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం బకాయిల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేసి, తద్వారా ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చిందని ఆయన తెలిపారు.రిటైర్డ్ అయిన ఉద్యోగులకు : పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని ఆర్థికశాఖ తెలిపింది. అందులో భాగంగా రిటైర్డ్ ఉద్యోగులు, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు సంబంధించి చాలా కాలంగా పెండింగులో ఉన్న జనరల్ ప్రావిడెంట్ ఫండ్ బకాయిలను వంద శాతం చెల్లించింది. జీపీఎఫ్ ఖాతాల్లో ఎలాంటి పెండింగ్? బిల్లులు ఇక లేవని సర్కారు స్పష్టం చేసింది. విశ్రాంత ఉద్యోగులకు సంబంధించి సెప్టెంబరు 2025 వరకు ఉన్న కమ్యూటేషన్ బకాయిలన్నింటినీ పూర్తిగా చెల్లించినట్లు వివరించింది.రాబోయే రోజుల్లో మిగిలిన బకాయిలు : అంతేకాకుండా ఉద్యోగులు లేదా పింఛన్‌దారులు గతంలో ప్రభుత్వానికి పంపిన రూ.10 వేల లోపు ఉన్న దాదాపు రూ.5 లక్షలకు పైగా బిల్లులను ప్రత్యేకంగా గుర్తించి నూరుశాతం చెల్లించినట్లు అధికారులు వివరించారు. సర్కారు నిర్ణయంపై ఉద్యోగ సంఘాల నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వ సానుకూల ధోరణి అభినందనీయమని కొనియాడారు. రాబోయే రోజుల్లో మిగిలిన బకాయిలను కూడా క్రమపద్ధతిలో చెల్లిస్తామని ఆర్థికశాఖ అధికారులు వెల్లడించారని పేర్కొన్నారు.రెండు నెలల క్రితం రాష్ట్రంలో ప్రభుత్వ రిటైర్డ్? ఉద్యోగులకు వంద రోజుల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు చెల్లించేలా కార్యాచరణ చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రత్యేక రాష్ట్ర ఏర్పడే నాటికి ఒక్క రూపాయి బకాయి లేదన్న మంత్రివర్గం, పదేళ్లు అధికారంలో ఉన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి రూ. వేల కోట్ల బిల్లులు పెండింగ్?లో పెట్టిందని పేర్కొంది. రిటైర్డ్ ఉద్యోగులు ఆఫీసులు, సచివాలయం చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా వెంటనే వారికి ఇచ్చే బకాయిల చెల్లింపులకు తగిన చర్యలు చేపట్టి నిర్ణయించినట్లు తాజాగా మిగిలిన బకాయిల చెల్లింపులు విడుదల చేసింది.మరోవైపు ఈహెచ్‌ఎస్‌అమలు కోసం ఉద్యోగుల మూల వేతనంలో 1.5 శాతం మొత్తాన్ని మినహాయించాలని ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జూన్‌లో చెల్లించిన 2026 మే నెలకు సంబంధించిన వేతనం లేదా ఫించన్ నుంచి మినహాయించిన మొత్తాన్ని ఆర్థికశాఖలో ప్రత్యేకంగా ఈహెచ్‌ఎస్ నిధికి జమ చేయాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల డ్రాయింగ్ సూచించింది. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగులుగా ఉన్నా లేదా మరొకరు పింఛనుదారులైనా వారిలో ఒకరికి మినహాయించాలని స్పష్టం చేశారు.గత డిసెంబర్?లో రూ.713 కోట్లు విడుదల : తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల్లో డిసెంబరుకు సంబంధించిన రూ.713 కోట్లను ప్రభుత్వం చేసింది. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల రూ.700 కోట్ల చొప్పున విడుదల చేస్తామని ఆర్థికశాఖ మంత్రి గతంలో సర్కారు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ డిసెంబర్ లో నిధులు విడుదల చేయాలని ఆర్థికశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగ సంఘాలు జూన్‌లో ఆందోళనకు సిద్ధపడటంతో ప్రతినెల రూ.700 కోట్ల చొప్పున నిధుల విడుదల చేస్తామనీ అదే నెలలో సర్కారు ప్రకటించింది. ఆ తర్వాత ప్రతి నెల రూ.700 కోట్ల చొప్పున విడుదల చేస్తూ వస్తోంది.

# శ్రీకాకుళంలో తీవ్ర విషాదం ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్యాయత్నం

**ఇద్దరు కన్నబిడ్డల గొంతు కోసి చంపిన తల్లి**

**అనంతరం గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నం**

**ఆసుపత్రిలో విషమంగా మహిళ పరిస్థితి**

**ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



శ్రీకాకుళం జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. కన్నతల్లే తన ఇద్దరు బిడ్డలను అతి కిరాతకంగా హతమార్చి, అనంతరం తానూ ఆత్మహత్యకు యత్నించింది. ఈ అమానుష ఘటన ఆమదాలవలస మండలం వెదుళ్లవలస గ్రామంలో వెలుగుచూసింది. ప్రస్తుతం ఆ మహిళ పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం.పోలీసుల కథనం ప్రకారం.. వెదుళ్లవలస గ్రామానికి చెందిన కుర్మారపు వరలక్ష్మి అనే మహిళ, తన ఇద్దరు చిన్నారుల గొంతులు కోసి దారుణంగా హత్య చేసింది. ఆపై అదే కత్తితో తన గొంతు కోసుకుని బలవన్మరణానికి ప్రయత్నించింది. ఈ ఘోరాన్ని గమనించిన గ్రామస్థులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న వరలక్ష్మిని హుటాహుటిన శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఈ దారుణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, విచారణలో పూర్తి వివరాలు వెల్లడవుతాయని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# సస్పెండైన ఐపీఎస్ అధికారి సునీల్ కి షాక్

సస్పెన్షన్‌లో ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ పదవీ విరమణ రోజే ఆయనకు ఊహించని పరిణామం ఎదురైంది. ఆయనకు అందాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ ఆయన భార్య పి. అరుణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.వయఃపరిమితి కారణంగా సునీల్ కుమార్ మంగళవారం పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన భార్య ప్రభుత్వానికి ఒక పిటిషన్ సమర్పించారు. తమ మధ్య వైవాహిక వివాదాలు ఉన్నాయని, తన భర్తపై గృహ హింస, వరకట్న వేధింపుల ఆరోపణలు ఉన్నాయని అరుణ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ విషయమై 2017 జూన్‌లోనే కేసు నమోదైనట్లు ఆమె వివరించారు. ఒకవేళ ఇప్పుడు ఆయనకు రిటైర్మెంట్ ప్రయోజనాలు అందిస్తే, తన జీవనోపాధికి తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.కాగా, సునీల్ కుమార్ జూన్ 30న పదవీ విరమణ చేసేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఆయనపై ఉన్న క్రమశిక్షణా చర్యలు, క్రిమినల్ కేసులు యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఆల్ ఇండియా సర్వీసెస్ నిబంధనల ప్రకారం, ఈ విచారణల తుది ఫలితాలను బట్టి ఆయన పెన్షన్, ఇతర ప్రయోజనాలపై నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్‌గా పనిచేసిన సునీల్ కుమార్.. అప్పట్లో ఎంపీ రఘురామకృష్ణరాజుపై కస్టోడియల్ టార్చర్, ఫైర్ సర్వీసెస్ డీజీగా ఉన్న సమయంలో నిధుల దుర్వినియోగం వంటి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అలాగే ప్రభుత్వ అనుమతి లేకుండా పలుమార్లు విదేశాలకు వెళ్లారనే



కారణంతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది. ఈ ఆరోపణలపై ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది.

అక్షర టైమ్స్

# వర్షా కాలంలో నోరూరుంచే మొక్క రెసిపీస్.. ఇలా ట్రై చేయండి!











వర్షాకాలం మొదలైదంటే చాలు వాతావరణంలో మార్పులతో పాటు మన ఆలోచనల్లో కూడా మార్పులు వస్తాయి. వర్షాలు పడిన వెంటనే వేడి వేడిగా, కారంకారంగా ఏదైనా తినాలి అని మనసు లాగేస్తుంది. ముఖ్యంగా వేడిగా బజ్జీలు కనిస్తే మనసు అస్సలు ఆగదు. చటుక్కున నోట్లో వేసుకోవాలనిపిస్తుంది. కానీ అలాంటి ఆయిలీ ఫుడ్ తినడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు రావచ్చు. కాబట్టి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా, వర్షం కాలంలో నోటి రుచిగా ఉండే మొక్కజొన్నలు, వాటి నుండి రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలను ఎలా తయారు చేసుకోవచ్చో తెలుసుకుందా పదండి. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు.

ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది. ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది.

మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది.

మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది.

ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు. ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు.

తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకొండి. తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకొండి.

### నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం.. చరిత్ర, ప్రాముఖ్యత,

# ఈ ఏడాది రక్తదాతల దినోత్సవం థీమ్ ఏమిటంటే..



రక్తదానం చేయండి.. ప్రాణదాత కండి ఈ నినాదం గురించి అందరికీ తెలిసిందే. రక్తదానాన్ని గొప్ప దానంగా భావిస్తారు. ఒక యూనిట్ రక్తంముగ్గురు జీవితాలను కాపాడుతుంది. ఇలా రక్తం దానం చేయడం వలన ప్రాణం కాపాడడమే కాదు.. ఆరోగ్యానికి కూడా లాభం. అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో రక్తం అందుబాటులో లేకపోతే.. అది రోగి జీవితానికి ప్రాణాంతకం కావచ్చు. ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రస్తుతం అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్ప దానంగా పరిగణించబడుతుంది. శరీరంలో తగినంత రక్తం లేకపోవడం ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు.. సరైన సమయంలో రక్తం బాధితునికి అందుబాటులో లేకపోతే.. అప్పుడు రోగి జీవితం ప్రమాదంలో పడవచ్చు. అయితే రక్తదానం ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటారు. ఈ రోజు ప్రధాన లక్ష్యం.. ప్రజలలో రక్తదానం గురించి అవగాహన కల్పించడం. కనుక ఈ రోజు ప్రపంచ రక్తదాతల దినోత్సవానికి సంబంధించిన కొన్ని విషయాల గురించి తెలుసుకుందాం. ప్రపంచ రక్తదాతల దినోత్సవం చరిత్ర ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని తొలిసారిగా 2004లో జరుపుకున్నారు. 2005లో 58వ ప్రపంచ ఆరోగ్య సభ దీనిని వార్షిక ప్రపంచ కార్యక్రమంగా ప్రకటించింది. అప్పటి నుంచి రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటున్నారు. జూన్ 14 జీవశాస్త్రవేత్త, వైద్యుడు అయిన కార్ల్ ల్యాండ్‌స్టైనర్ పుట్టినరోజు కూడా. ఆయనను ఆధునిక రక్త మార్పిడి స్థాపకుడు అని పిలుస్తారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025 థీమ్ ప్రతి సంవత్సరం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఒక ప్రత్యేక ఇతివృత్తంతో జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అంటే 2025 సంవత్సరానికి ఇతివృత్తం "రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి: కలిసి మనం అందరం ప్రాణాలను కాపాడుకుందాం". ఈ సంవత్సరం ఇతివృత్తం రక్తదానం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.

**జగన్నాథునికి వేప పొడిని నైవేద్యంగా ఎందుకు సమర్పిస్తారో తెలుసా..**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం ప్రాముఖ్యత రక్తదానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. జూన్ 14 రక్తదాతలను గౌరవించడానికి అంకితం చేయబడింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం రక్తదానం గురించి అవగాహన పెంచి, రక్తదానం చేయమని ప్రజలను ప్రోత్సహిస్తుంది. రక్తదానం చేయడం వల్ల పేద ధనిక అనే తేడాలేకుండా ప్రమాదంలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చు. ఇక రక్త దానం చేయడం వలన అనేక ఆరోగ్య లాభాలు కూడా ఉన్నాయి. రక్తదానం ద్వారా శరీరంలో కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయి. ఇది హృదయ ఆరోగ్యానికి మంచిది. రక్త దానం చేయడం కూడా ఒక సామాజిక బాధ్యత. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు లేదా రక్తహీనతతో బాధపడుతున్నవారికి మీరు ఇచ్చే రక్తం ఒక వరం.

# అరటి పండు నల్లగా మారితే పారేస్తున్నారా?
# ఆగండి ప్రయోజనాలు తెలిస్తే షాక్ అవుతారు!

సాధారణంగా అరటిపండు అనగానే పచ్చిగా లేదా కొద్దిగా పండిన వాటిని తినడానికే చాలామంది ఇష్టపడతారు. కానీ, బాగా పండి, తొక్క నల్లగా మారిన అరటిపండ్లను పారేయడం చాలామంది చేస్తుంటారు. నిజానికి, నల్ల మచ్చలు ఏర్పడిన లేదా పూర్తిగా పండిన అరటిపండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మీకు తెలుసా? పోషకాలు నిండిన ఈ పండ్లు సులభంగా జీర్ణమవుతాయి. వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పుడు ఒక లుక్కేద్దాం. పండిపోయిన అరటిపండ్లు తినడం సాధారణంగా మంచిదే, కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే, కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. పండిపోయిన అరటిపండ్లు పోషకాలు నిండినవే, చాలా సందర్భాలలో తినడానికి సురక్షితమైనవే. మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి, ముఖ్యంగా మధుమేహం ఉన్నట్లయితే, ఎంత మోతాదులో తీసుకోవాలో చూసుకోవడం మంచిది. ఇలా మెత్తబడిన అరటిపండ్ల ప్రయోజనాలు, తినడం వల్ల కలిగే అనర్థాల గురించి తెలుసుకుందాం..

**సులభంగా జీర్ణం:** అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. దీనివల్ల జీర్ణం చేసుకోవడం చాలా సులభం. బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇది మంచిది.

**యాంటీఆక్సిడెంట్లు అధికం:** బాగా పండిన అరటిపండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

**గుండె ఆరోగ్యానికి మంచిది:** వీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.

**మానసిక ప్రశాంతత:** పండిన అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఎక్కువగా ఉంటుంది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది, తద్వారా ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.

**కండరాల నొప్పుల నుండి ఉపశమనం :** పొటాషియం అధికంగా ఉండటం వల్ల కండరాల నొప్పులు, తిమ్మిర్లను తగ్గించడంలో సహాయపడుతుంది.

**రొట్టెలు, స్మూతీలకు ఉత్తమం:** బాగా పండిన అరటిపండ్లు తీపిగా, మెత్తగా మారతాయి. ఇవి అరటిపండు బ్రెడ్, మఫిన్‌లు, స్మూతీలు వంటి వాటికి చాలా బాగుంటాయి. వాటి సహజ తీపి వల్ల అదనపు చక్కెర వేయాల్సిన అవసరం కూడా ఉండదు.



### ఎప్పుడు తినకూడదు/జాగ్రత్తలు:

**చక్కెర స్థాయిలు:** అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలనుకునే వారు బాగా పండిన అరటిపండ్లను పరిమితంగా తీసుకోవాలి లేదా వాటికి బదులుగా కొద్దిగా పచ్చిగా ఉన్న అరటిపండ్లను ఎంచుకోవడం మంచిది.

**బరువు తగ్గాలనుకునే వారికి:** బాగా పండిన అరటిపండ్లలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారు వీటిని ఎక్కువగా తీసుకోకపోవడం మంచిది.

**వాసన/శిలీంధ్రం:** పండు పూర్తిగా నల్లగా మారి, పులిసిన వాసన వస్తే, జిగురుగా మారితే లేదా దానిపై శిలీంధ్రం (ఫంగస్/బూజు) కనిపిస్తే వాటిని తినకూడదు.

**లోపల నల్లగా ఉంటే :** తొక్క నల్లగా ఉన్నప్పటికీ, లోపలి గుజ్జు పూర్తిగా నల్లగా, మెత్తగా మారితే వాటిని పడేయడం మంచిది.

### పసుపు పొడిని ఇలా స్టోర్ చేయండి..
# మస్త్ రోజులు నిల్వ ఉంటది..!



వంటగదిలో మనం ప్రతిరోజూ ఉపయోగించే ముఖ్యమైన మసాలా దినుసుల్లో పసుపు పొడి ఒకటి. పసుపు రుచి, రంగుతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. అయితే పసుపు పొడిని ఎక్కువ రోజులు సురక్షితంగా నిల్వ చేయడం కొంచెం కష్టమైన పని. ఎందుకంటే సరిగ్గా నిల్వ చేయకపోతే దానిలో చిన్న పురుగులు, దోమలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పసుపు పొడిని తేమ లేని శుభ్రమైన పరిస్థితుల్లో నిల్వ చేయడం చాలా ముఖ్యం. పసుపు కేవలం వంటకాలకే పరిమితం కాదు. ఇది అనేక ఆరోగ్య లక్షణాలను కలిగి ఉంది. భారతీయ సంప్రదాయంలో పసుపు పవిత్రతకు చిహ్నంగా భావించబడుతుంది. ఇందులో ఉండే కర్క్యూమిన్ అనే సహజ పదార్థం శరీరానికి శక్తిని ఇస్తుంది.. దెబ్బలు, వాపులను తగ్గిస్తుంది. పసుపులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు శరీరాన్ని టాక్సిన్ ల నుండి కాపాడతాయి. ఈ ప్రయోజనాలను పూర్తిగా పొందాలంటే పసుపు పొడిని సరిగ్గా నిల్వ చేయడం తప్పనిసరి. పసుపు పొడిని సురక్షితంగా నిల్వ చేసే మార్గాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలు.. పసుపు పొడిని గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలలో ఉంచాలి. ముఖ్యంగా గాజు సీసాలు ఉత్తమమైనవి. తేమ లేని ప్రదేశం.. పసుపు పొడి ఉంచే ప్రదేశం పూర్తిగా తేమ లేకుండా.. చలికాలంలో తడి పడే చోటు కాకుండా ఉండాలి. పొడి స్పూన్ వాడకం.. పసుపు పొడిని తీసేందుకు తడి లేని స్పూన్ ఉపయోగించాలి. తడి స్పూన్ వాడితే తేమ చేరి పురుగులు వచ్చే అవకాశం ఉంటుంది. చిన్న భాగాలుగా నిల్వ.. ఒకేసారి ఎక్కువ పసుపు పొడిని ఒకే డబ్బాలో ఉంచకుండా చిన్న చిన్న భాగాలుగా విడదీసి వాడటానికి వేర్వేరు డబ్బాలలో నిల్వ చేయడం మంచిది. కొత్తగా తీసిన పసుపు కొమ్ముల్లో మట్టితో కలిసిన చెదలు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని కొన్న వెంటనే శుభ్రంగా కడగాలి. ముందుగా ఒక బౌల్ నిండా నీటిలో వేసి బాగా కదిలిస్తూ చక్కగా కడగాలి మట్టి పూర్తిగా తొలగేలా చూడాలి. అనంతరం ఆ పసుపు తడి లేకుండా ఉండేలా స్పాంజ్ గానీ.. శుభ్రమైన కాటన్ గానీ ఉపయోగించి తుడవాలి. తడి పూర్తిగా పోయేంత వరకు వర్షంలో లేదా తేమ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉంచకూడదు. పసుపు పూర్తిగా ఆరిన తర్వాత వాటిని కాగితం టవల్ తో చుట్టాలి. తర్వాత గాలి చొరబడని ఏర్ టైట్ డబ్బాలో వేసి ఫ్రిజ్ లోని కూరగాయల విభాగంలో నిల్వ చేయాలి. అవసరమైతే ఆ తరువాత వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి జిప్ లాక్ కవర్ లో పెట్టి ఫ్రీజర్ లో కూడా భద్రపరచవచ్చు. ఇలా చేస్తే పసుపు ఎక్కువ రోజులు నాణ్యతతో ఉండే అవకాశం ఉంటుంది. పసుపు పొడి లాంటి మసాలా పదార్థాలను ఎప్పటికీ నేరుగా ఎండ తగిలే ప్రదేశాల్లో ఉంచకూడదు. ఎక్కువ వెలుతురు లేదా వేడి ఉన్న ప్రదేశాల్లో ఉంచితే పసుపు తన అసలైన లక్షణాలను కోల్పోతుంది. రంగు మారిపోవచ్చు, దుర్వాసన రావచ్చు. అందుకే పసుపు పొడిని చల్లగా నీడ ఉన్న ప్రదేశంలో ఉంచడం ఉత్తమం. ఈ సూచనలు పాటిస్తే మీరు ఇంట్లో ఉన్న పసుపు పొడిని.. అలాగే తాజా పసుపును నాణ్యత కోల్పోకుండా ఎక్కువ రోజుల పాటు తాజాగా ఉంచుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాలు పొందడానికి ఇలా నిల్వ చేయడమే ఉత్తమమైన మార్గం.

### డయాబెటిస్‌తో బాధపడుతున్నారా..
# ఈ 6 పానీయాలను అస్సలు తాగకండి..



ఈ మధ్య కాలంలో చాలా మంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు అందరూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అయితే, ఈ సమస్య ఉన్నవారు కొన్ని పానీయాలను తీసుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో జీవనశైలి మారిపోవడం వల్ల చాలా మంది ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందులో ముఖ్యమైనది డయాబెటిస్. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు చాలా మంది ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. మధుమేహం ఒకసారి వస్తే, అది శరీరాన్ని నెమ్మదిగా ప్రభావితం చేస్తుంది. కాబట్టి, ఇలాంటి వారు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. అంతేకాకుండా, కొన్ని పానీయాలు నివారించాలి. ఎందుకంటే ఇవి ఆరోగ్యంగా కనిపించవచ్చు కానీ డయాబెటిస్ ఉన్నవారికి ప్రమాదకరం. కాబట్టి, ఈ 6 పానీయాలను అస్సులు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**తీపిగా ఉన్న టీ :** రోజూ తాగే టీలో ఎక్కువ చక్కెర కలిపితే అది మధుమేహ ప్రమాదాన్ని పెంచుతుంది. పైగా టీలో ఉండే కెఫిన్ కూడా రక్తంలో చక్కెర స్థాయిని పెంచే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, హెర్బల్ టీను మాత్రమే తాగడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆల్కహాల్ :** మధుమేహం ఉన్నవారు కొన్నిసార్లు మద్యం అప్పుడప్పుడు తాగితే ఏం అవుతుందులే అని అనుకుంటారు. కానీ మద్యంలో చక్కెరలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. తరచుగా తాగితే కాలేయం బలహీనమవుతుంది. ఇది రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీసి డయాబెటిస్ రిస్క్‌ను పెంచుతుంది. కాబట్టి, ఆల్కహాల్ పూర్తిగా మానేయడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.


**ఎనర్జీ డ్రింక్స్ :** ఎనర్జీ డ్రింక్స్ లో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, మధుమేహం ఉన్నవారు వీటిని తీసుకోవడం మంచిది కాదు. సహజ శక్తి కావాలంటే మంచి ఆహారం తీసుకోవడం ఉత్తమం.

**సోడాజి :** డయాబెటిస్ ఉన్న వారికి సోడా ప్రమాదకరం. ఎందుకంటే ఇందులో చక్కెర ఎక్కువగా ఉండేలా తయారు చేస్తారు. రోజూ సోడా తాగితే డయాబెటిస్ పెరిగే ప్రమాదం రెట్టింపు అవుతుంది. దానికంటే కొబ్బరినీరు, తాజా నిమ్మరసం తాగడం మంచిది.

**తీపిగా ఉన్న కాఫీ :** విప్డ్ క్రీమ్, స్వీట్ సిరప్ వేసిన కాఫీలు బయట స్టోర్లలో అందుబాటులో ఉంటున్నాయి. ఇవి రుచిగా ఉంటాయి కానీ ఎక్కువగా తాగితే మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి సమస్యలు వస్తాయి. మంచి అలవాటు కోసం, తక్కువ చక్కెర కాఫీని తీసుకోండి.

**పండ్ల రసాలు :** తాజా పండ్ల రసాలు ఆరోగ్యంగా అనిపించవచ్చు కానీ.. వీటిలో ఫైబర్ తక్కువగా, చక్కెర ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. కాబట్టి పండ్ల రసం కంటే నేరుగా తినడం మంచిది. డయాబెటిస్ ఉన్నవారు ఏదైనా తాగే ముందు ఆలోచించాలి. ఆరోగ్యంగా అనిపించిన, తీపిగా ఉండే పదార్థాలను జాగ్రత్తగా తీసుకోవాలి. సరైన జీవనశైలి, సరైన ఆహారం మధుమేహాన్ని పూర్తిగా నియంత్రించవచ్చు.

## ఇలా చేస్తే ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు!



ఎనిమిది గంటలైనా కుర్చీలో కూర్చుని కంప్యూటర్‌పై పనిచేస్తూ ఉంటారు. ఇలా ఎక్కువ సేపు కూర్చోవటం వల్ల రకరకాల ఆరోగ్య సమస్యలు వస్తూ ఉంటాయి. ఈ సమస్యలు రాకుండా ఆఫీసులో కూర్చుని చేసే 'యోగా' ఇప్పుడిప్పుడే ప్రాచుర్యంలోకి వస్తోంది. అలాంటి యోగాసనాలేమిటో ఏమిటో చూద్దాం...

**విశ్రాంతి కోసం :** ఎక్కువ సేపు కుర్చీలో కూర్చుని పనిచేస్తే ఒక విధమైన అలసట వస్తుంది. ఇది తొలగిపోవటానికి కుర్చీలో కూర్చునే విశ్రాంతి తీసుకొనే ఆసనం ఒకటుంది. కుర్చీలో నడుమును నిటారుగా ఉంచి...అరిచేతులను తొడలపై ఉంచాలి. మూడు నిమిషాలు కళ్లు మూసుకొని దీర్ఘశ్వాసలు తీసుకోవాలి. ఇలా రోజుకు కనీసం రెండు సార్లు చేస్తే అలసట తొలగిపోతుంది.


**నడుము నొప్పి పోవాలంటే :** నడుము నెప్పి పోవాలంటే ముందు ఉన్న డెస్క్‌పై చేతులు ఉంచాలి. తల పైకెత్తి నడుమును ముందుకు వంచాలి. పది సెకన్ల తర్వాత నడమును లోపలికి వంచి తలను డెస్క్ వైపు వచ్చేలా వంచాలి. ఇలా పది సార్లు చేస్తే నడుము నెప్పికి కొంత ఉపశమనం లభిస్తుంది.

**అరచేయి.. మోచేతి నొప్పులు పోవాలంటే :** పిడికిలి బిగించి చేతిని ముందుకు చాపాలి. పిడికిలిని గుండ్రంగా ఎడమవైపునకు.. ఆ తర్వాత కుడివైపునకు తిప్పాలి. ఇలా పది సార్లు చేసిన తర్వాత రెండు చేతులను ముందుకు చాపి అరిచేతి భాగం ముందకు వచ్చేలా వేళ్లను లాక్ చేయాలి. ఇలా చేతులను ముందుకు.. వెనక్కు కదపాలి. ఇలా పది సార్లు చేయాలి. ఈ రెండు ఎక్సర్‌సైజ్‌ల వల్ల చేతుల నెప్పులు తగ్గుతాయి.ద

**తొడ కండరాల కోసం :** ఎక్కువ సేపు కుర్చీలో కదలకుండా కూర్చుంటే తొడ కండరాలు బిగిసుకుపోతాయి. ఈ ఇబ్బందిని తొలగించటానికి కుర్చీలో నిటారుగా కూర్చుని.. ఎడమ కాలి మడమను కుడి కాలి తొడపై పెట్టాలి. ఆ తర్వాత కళ్లు మూసుకొని 7 నుంచి 10 సార్లు దీర్ఘశ్వాసను తీసుకోవాలి. ఇలా చేస్తే తొడ కండరాలపై ఒత్తిడి తొలగిపోతుంది.

# యూఏఈలో భారత పాస్‌పోర్ట్, వీసా సేవల్లో కీలక మార్పులు

## జూలై 1 నుంచి కొత్త నిబంధనలు ఇవే!




యూఏఈలోని భారత రాయబార కార్యాలయాలు జూలై 1 నుంచి కాన్సులర్ సేవల్లో కీలక మార్పులు చేస్తున్నాయి. పాస్‌పోర్ట్, వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్ కోసం పాత ఏజెన్సీల స్థానంలో కొత్త సర్వీస్ ప్రొవైడర్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఎమిరేట్స్‌లో నివసిస్తున్న దాదాపు 35 లక్షల మంది భారతీయులపై ఈ మార్పు ప్రభావం చూపనుంది. డేటా మైగ్రేషన్ పనుల కారణంగా జూన్ 30 వరకు సర్వీస్ బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపివేశారు. కొత్త వ్యవస్థ సాఫీగా ప్రారంభం కావడానికే ఈ నిర్ణయం తీసుకున్నారు. జూలై 1 నుంచి కొత్త సెంటర్లు దరఖాస్తులను స్వీకరించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న రిక్వెస్ట్‌లను కూడా క్లియర్ చేస్తాయి. దుబాయ్‌లోని తెలుగు కుటుంబాలు తాజా లింకుల కోసం ఎంబసీ అధికారిక పోర్టల్‌ను సందర్శించాల్సి ఉంటుంది. దరఖాస్తుదారుల వెయిటింగ్ టైమ్‌ను తగ్గించడమే కాకుండా, ముఖ్యమైన డాక్యుమెంట్ల డిజిటల్ ట్రాకింగ్‌ను మెరుగుపరచడం ఈ మార్పు ప్రధాన ఉద్దేశం. మీకు కావాల్సిన సర్వీస్ ఏ సెంటర్‌లో అందుబాటులో ఉందో తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌ను ఒకసారి చెక్ చేసుకోండి. యూఏఈలో కొత్త ఇండియన్ పాస్‌పోర్ట్ సెంటర్లు.. ఎక్కడెక్కడంటే దుబాయ్, అబుదాబి, షార్జా, నార్తర్న్ ఎమిరేట్స్‌లో కొత్త సెంటర్లు అందుబాటులోకి రానున్నాయి. పాస్‌పోర్ట్ రెన్యూవల్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికేట్ సేవలు ఈ హబ్‌లలో లభిస్తాయి. వీటితో పాటు ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా కార్డులు, లీగల్ అటెస్టేషన్ పనులను కూడా ఇక్కడే పూర్తి చేసుకోవచ్చు. అత్యవసర ప్రయాణాలు చేసే వారికి ఈ సెంటర్లు ఎంతో వేగంగా సేవలు అందిస్తాయి. ఇక మారుమూల ప్రాంతాల్లో ఉండేవారి కోసం ప్రత్యేకంగా వారాంతాల్లో మొబైల్ యూనిట్లు కూడా అందుబాటులో ఉంటాయి. జూన్ చివరి వారంలో అపాయింట్‌మెంట్ ఉన్నవారు రీఫండ్ కోసం పాత సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించాలి. జూలై నుంచి కొత్త పోర్టల్ ద్వారా మళ్లీ స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. పాత పేమెంట్స్ ఆటోమేటిక్‌గా ట్రాన్స్‌ఫర్ కావు, కాబట్టి గతంలో చెల్లించిన రసీదులను జాగ్రత్తగా ఉంచుకోండి. దీనివల్ల మీ అప్లికేషన్ ప్రయారిటీలో ఉండటమే కాకుండా ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారు. కొత్త స్లాట్ మిస్ కాకుండా ఉండాలంటే మీ ఈమెయిల్ అప్‌డేట్స్‌ను గమనిస్తూ ఉండండి. ఇండియన్ వీసా, అటెస్టేషన్ సేవల వివరాలు చాలా సెంటర్లు పనిదినాల్లో ఉదయం 8:00 గంటల నుంచి రాత్రి 8:00 గంటల వరకు తెరిచి ఉంటాయి. ఎమర్జెన్సీ వీసాల కోసం కొన్ని సెంటర్లు వారాంతాల్లో కూడా పరిమిత సమయం పాటు పనిచేస్తాయి. ఫీజు చెల్లింపుల కోసం లోకల్ డెబిట్ కార్డులు, మొబైల్ వాలెట్లను వాడుకోవచ్చు. డాక్యుమెంట్ అటెస్టేషన్ త్వరగా కావాలనుకునే ఎన్ఆర్ఐ విద్యార్థులకు, ఆఫీసు వేళల తర్వాత వెళ్లాలనుకునే ఉద్యోగులకు ఈ కొత్త టైమింగ్స్ ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయి. యూఏఈ ఇండియన్ కాన్సులర్ సర్వీస్ – క్విక్ గైడ్ సేవ రకం అవసరమైనవి ప్రధాన కేంద్రాలు పాస్‌పోర్ట్ రెన్యూవల్ ఒరిజినల్ పాస్‌పోర్ట్ దుబాయ్ మరియు అబుదాబి పీసీసీ ఆధార్ లేదా ఐడీ షార్జా మరియు అజ్మాన్ ఓసీఐ కార్డు పౌరసత్వ ధృవీకరణ అన్ని కొత్త సెంటర్లు కొత్త హెల్ప్‌లైన్ నంబర్లు, అడ్రస్‌ల కోసం ఎంబసీ ఇచ్చే నోటిఫికేషన్లను ఎప్పటికప్పుడు ఫాలో అవ్వండి. సెంటర్లకు వెళ్లేముందు డాక్యుమెంట్లన్నీ సరిగ్గా ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోండి. మీ వెంట ఒరిజినల్ ఎమిరేట్స్ ఐడీ, డిజిటల్ అపాయింట్‌మెంట్ కాపీ తప్పనిసరిగా ఉండాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే యూఏఈలోని భారతీయులు ఎటువంటి ఇబ్బంది లేకుండా సేవలు పొందవచ్చు. అప్‌డేటెడ్‌గా ఉండటం వల్ల మీ ప్రయాణ, ఉద్యోగ పనులకు ఎటువంటి ఆటంకం కలగదు.

# అమెరికాతో దోహాలో ఎలాంటి చర్చల్లేవ్ బాంబు పేల్చిన ఇరాన్




ట్రంప్‌ను ఏకి పారేస్తున్న అమెరికన్లు.. పశ్చిమాసియాలో నాలుగు నెలలుగా కొనసాగుతున్న సుదీర్ఘ యుద్ధాన్ని ముగించేందుకు కుదిరిన మధ్యంతర కాల్పుల విరమణ ఒప్పందం తీవ్రమైన ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. జూన్ 17న కుదిరిన ఈ తాత్కాలిక సంధి ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించారని ఇరుపక్షాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు గుప్పించుకుంటున్న తరుణంలో.. వారాంతంలో చోటుచేసుకున్న పరస్పర క్షిపణి దాడులు పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చాయి. ఈ నేపథ్యంలో నాలుగు నెలల యుద్ధాన్ని ముగించే వ్యూహాత్మక చర్చల కోసం ఇరాన్ – అమెరికా సంప్రదింపుల బృందాలు ఈ వారం ఖతార్ రాజధాని దోహాకు చేరుకోవాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి ఎలాంటి అధికారిక సమావేశం ఖరారు కాలేదని సోమవారం స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ చర్చల కోసం తన అల్లుడు జారెడ్ కుష్నర్, ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్‌ల నేతృత్వంలో ఒక ఉన్నత స్థాయి బృందాన్ని పంపుతున్నట్లు వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ వెల్లడించారు. అయితే, ఇరాన్ తన సాంకేతిక ప్రతినిధి బృందాన్ని ఖతార్‌కు పంపుతున్నప్పటికీ, దానికి అమెరికన్ల పర్యటనతో ఎటువంటి సంబంధం లేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ తేల్చి చెప్పారు. రాబోయే రోజుల్లో అమెరికా పక్షంతో ఏ స్థాయిలోనూ నేరుగా చర్చల సమావేశాలు జరపబోమని ఆయన ప్రకటించారు. అయితే, మరోవైపు ఈ ప్రణాళికల గురించి తెలిసిన అధికారులు స్పందిస్తూ.. అమెరికా, ఇరాన్‌లకు చెందిన సాంకేతిక బృందాలు బుధవారం ఖతార్, పాకిస్తాన్ మధ్యవర్తులతో విడివిడిగా సమావేశమయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ పరిణామాలపై అధ్యక్షుడు ట్రంప్ ఓవల్ ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ.. దోహా సమావేశం ముఖ్యమైనది కావచ్చు లేదా కాకపోవచ్చు అని వ్యాఖ్యానిస్తూనే, తాము సైనికంగా గెలుస్తున్నామని, ఇరాన్‌ను అణ్వాయుధ తయారీ వైపు వెళ్లకుండా అడ్డుకోవడమే తమ ప్రధాన షరతు అని పునరుద్ఘాటించారు. ఈ అంతర్జాతీయ సంక్షోభం కారణంగా ప్రపంచ చమురు వాణిజ్యంలో ఐదో వంతు రవాణా సాగే అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధి గుండా సముద్ర రవాణా స్తంభించిపోయింది. గత ఫిబ్రవరి 28న అమెరికా, దాడి చేసినప్పటి నుండి ఈ మార్గంలో ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ జలమార్గం మూసివేత వల్ల అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల పైకి చేరాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణాన్ని పెంచడమే కాకుండా, నవంబరులో జరగబోయే అమెరికా కాంగ్రెస్ మధ్యంతర ఎన్నికలకు ముందు ట్రంప్‌కు పెద్ద రాజకీయ తలనొప్పిగా మారింది. శాంతి ఒప్పందానికి బ్రేక్.. అమెరికాకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన ఇరాన్.. హార్ముజ్ జలసంధి వద్ద మళ్లీ యుద్ధ మేఘాలు చట్టసభ సభ్యుల అనుమతి లేకుండా యుద్ధాన్ని కొనసాగిస్తున్నందుకు సొంత రిపబ్లికన్ పార్టీ నేతలే ట్రంప్‌ను విమర్శిస్తున్నారు. ఇరాన్ గురించి సంప్రదింపుల బృందం కాంగ్రెస్ సభ్యులకు ఫోన్ ద్వారా బ్రీఫింగ్ ఇవ్వగా.. సెనేట్‌లోని అగ్రశ్రేణి డెమోక్రాట్ చక్ షుమర్ ఆ బ్రీఫింగ్‌ను తీవ్రంగా తప్పుపట్టారు. అమెరికాను ఒక ఖరీదైన యుద్ధంలోకి లాగిన ట్రంప్ ప్రభుత్వం, ప్రతిఫలంగా అమెరికన్లకు ఏమి దక్కిందో చెప్పలేకపోతోందని, ఇరాన్ ఇప్పటికీ హార్ముజ్ జలసంధిపై ప్రమాదకరమైన పట్టును నిలుపుకుంటూనే చమురు ద్వారా బిలియన్ల కొద్దీ ఆర్జిస్తోందని విమర్శించారు. ప్రస్తుతానికి ఇరాన్ తన పొరుగు దేశమైన ఒమన్‌తో పంచుకుంటున్న ఈ జలసంధిపై పూర్తి నియంత్రణ సాధించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ మార్గాన్ని ఉపయోగించే ఓడల నుండి రుసుములు వసూలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే నౌకలను అడ్డుకోవాలని యోచిస్తోంది. ఇటీవలి రోజుల్లో వాణిజ్య నౌకలపై జరిగిన దాడులు, దానికి ప్రతిస్పందనగా అమెరికా జరిపిన బాంబు దాడులు, మరియు కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ ప్రయోగించిన క్షిపణులతో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. ఈ ఉద్రిక్తతలను తగ్గించడానికి, జలసంధిలోని మైన్లను (మందుపాతరలను) తొలగించడానికి తాను ఒమన్‌తో కలిసి పనిచేస్తున్నట్లు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తెలపగా, ఒప్పంద నిబంధనల ప్రకారం మందుపాతరల తొలగింపును కేవలం తామే చేపడతామని, ఫ్రాన్స్ పరిస్థితిని క్లిష్టతరం చేయవద్దని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ ఘరీబాబాది హెచ్చరించారు. ఈ పరిణామాల మధ్య, ఖతార్‌లో స్తంభింపజేసిన 12 బిలియన్ డాలర్ల ఇరాన్ ఆస్తులలో 6 బిలియన్ డాలర్లను విడుదల చేయడానికి అమెరికా అంగీకరించిందని, అలాగే తమ చమురు రంగంపై ఆంక్షలకు మినహాయింపులు లభించాయని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ప్రకటించారు. దీనిని ఆయన ఇరాన్ ప్రజల గొప్ప విజయంగా అభివర్ణించినప్పటికీ, వారాంతపు ఘర్షణల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు మరో 1 శాతం పైగా పెరిగాయి.

# బంగారం, వెండి ధరలు భారీగా పతనం







మరింతగా తగ్గే అవకాశముందా.. కొనుగోలుపై నిపుణులు ఏమంటున్నారంటే.. పశ్చిమ ఆసియాలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు సడలడం, అంతర్జాతీయ ఆర్థిక పరిణామాల నేపథ్యంలో నేడు బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు ఒత్తిడికి గురై తగ్గుముఖం పట్టాయి. అమెరికన్ డాలర్ బలపడటం, ముడి చమురు ధరల్లో పెరుగుదల, అమెరికా ఫెడరల్ రిజర్వ్ ద్రవ్య విధానాలపై ఉన్న అంచనాలు విలువైన లోహాల మార్కెట్‌లో ఈ అస్థిరతకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఇరాన్ , యునైటెడ్ స్టేట్స్ మధ్య దౌత్యపరమైన చర్చలు పునరుద్ధరించబడిన సంకేతాల వల్ల మధ్యప్రాచ్యంలో నెలకొన్న సంక్షోభ భయాలు కొంత తగ్గాయి. దీంతో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తిగా భావించే నుండి అధిక రిస్క్ ఉండే ఇతర పెట్టుబడి మార్గాల వైపు మళ్లడం ప్రారంభించారు. ఈ పరిణామాల వల్ల దేశీయ మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ఆగస్టు 5న డెలివరీ కానున్న ధర 0.57 శాతం తగ్గి 10 గ్రాములకు 1,43,340 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే సెప్టెంబర్ 4న డెలివరీ కానున్న వెండి ధర కూడా 0.41 శాతం తగ్గి కిలోకు 2,22,550 రూపాయలకు చేరింది. అంతర్జాతీయంగా కామెక్స్ మార్కెట్లో కూడా ఇదే ధోరణి కనిపించింది. అక్కడ బంగారం ధర ఔన్సుకు 17.50 డాలర్లు లేదా 0.43 శాతం తగ్గి 4,078.80 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, ట్రేడింగ్ సమయంలో ఇది గరిష్టంగా 4,102.90 డాలర్లను , కనిష్టంగా 4,062.60 డాలర్లను తాకింది. కామెక్స్ వెండి ధర కూడా ఔన్సుకు 1.53 శాతం క్షీణించి 58.315 డాలర్ల వద్దకు పడిపోయింది. భారతదేశంలో గత వారం కూడా బులియన్ మార్కెట్ భారీ పతనాన్ని చవిచూసింది; గత వారంలో ఎంసీఎక్స్ బంగారం 2.06 శాతం పడిపోగా, వెండి ధర ఏకంగా 6.4 శాతం మేర నష్టపోయింది. ప్రస్తుతం యూఎస్ డాలర్ సూచీ ఏడాది గరిష్ట స్థాయికి సమీపంలోనే కొనసాగుతుండటం వల్ల, ఇతర కరెన్సీలలో లావాదేవీలు జరిపే పెట్టుబడిదారులకు బంగారం, వెండి కొనుగోలు మరింత ఖరీదైనదిగా మారింది. దీనికి తోడు అమెరికా కేంద్ర బ్యాంకు అయిన ఫెడరల్ రిజర్వ్ ఈ సంవత్సరం మరోసారి వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉందనే అంచనాలతో ట్రెజరీ ఈల్డ్స్, డాలర్ మరింత బలపడ్డాయి. దీనివల్ల వడ్డీ లేని పెట్టుబడులైన బంగారం, వెండిలకు అంతర్జాతీయంగా డిమాండ్ పరిమితమైంది. మరోవైపు ముడి చమురు మార్కెట్ మాత్రం సానుకూలంగా స్పందించింది. బ్రెంట్ క్రూడ్ 0.85 శాతం పెరిగి బ్యారెల్‌కు 72.6 డాలర్లకు చేరుకోగా, యూఎస్ డబ్ల్యూటీఐ క్రూడ్ 1 శాతానికి పైగా లాభపడి బ్యారెల్‌కు 70 డాలర్ల సమీపంలో ట్రేడ్ అవుతోంది. బంగారం ధరలు తగ్గాయి .. ఈ రోజు తగ్గుదలతో పసిడి రేటు ఎంత వరకు పడిపోయిందంటే.. జూన్ 29, సోమవారం ధరలు ఇవే.. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక మార్కెట్లు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవుతుండటంతో పెట్టుబడిదారులు వివిధ ఆర్థిక గణాంకాలను నిశితంగా గమనిస్తున్నారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంబంధిత స్టాక్‌ల అధిక వాల్యుయేషన్లు, ప్రధాన ఆర్థిక వ్యవస్థల డేటా కోసం మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. డాలర్ బలంగా ఉండటం, పారిశ్రామిక డిమాండ్ బలహీనపడటం వంటి అంశాలు ముఖ్యంగా వెండిపై ఒత్తిడిని పెంచుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అయినప్పటికీ, కేంద్ర బ్యాంకుల నిరంతర కొనుగోళ్లు, భౌగోళిక రాజకీయ అనిశ్చితి భవిష్యత్తులో బంగారానికి కొంత మద్దతు ఇవ్వవచ్చు. రాబోయే రోజుల్లో బులియన్ మార్కెట్ సరైన దిశను తెలుసుకోవడానికి వ్యాపారులు అమెరికా నాన్-ఫార్మ్ పేరోల్స్, నిరుద్యోగ రేటు, తయారీ రంగ డేటా , ఫెడరల్ రిజర్వ్ అధికారుల నుంచి వచ్చే కీలక వ్యాఖ్యల కోసం ఆసక్తిగా వేచి చూస్తున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# మ్యూచువల్ ఫండ్స్ లో ఎస్ఐపీ రికార్డుల హవా



మీ పెట్టుబడులను భారీ సంపదగా మార్చుకోవడం ఎలామ్యూచువల్ ఫండ్స్ రంగంలో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ సరికొత్త రికార్డులను సృష్టించింది. మొత్తం ఈక్విటీ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ లో ఎస్ఐపీల వాటా ఇప్పుడు 40 శాతానికి పైగా చేరింది. మార్కెట్ ఒడిదుడుకులను తట్టుకుని నిలబడటంలో రిటైల్ ఇన్వెస్టర్లే ఇప్పుడు కీలకంగా మారారని ఈ గణాంకాలు చెబుతున్నాయి. ఒకేసారి పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టడం కంటే, క్రమశిక్షణతో కూడిన నెలవారీ పొదుపు వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని పొదుపుపరులకు కూడా ఇది ఒక గొప్ప సంపద సృష్టి మార్గంగా మారింది. దీర్ఘకాలిక ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లపై ఇన్వెస్టర్లకు నమ్మకం పెరుగుతోందని ఈ వృద్ధి స్పష్టం చేస్తోంది. ముఖ్యంగా స్మాల్-క్యాప్, మిడ్-క్యాప్ విభాగాల్లోకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. అయితే, మార్కెట్ గరిష్ట స్థాయిల్లో ఉన్నప్పుడు రిస్క్ తగ్గించుకోవడానికి పోర్ట్‌ఫోలియోలో సమతుల్యత పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. స్వల్పకాలిక లాభాల కంటే, నిలకడగా సంపదను పెంచుకోవడానికే ఇన్వెస్టర్లు ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్లలో ఎలాంటి పరిస్థితులు ఉన్నా, భారత మార్కెట్లోకి పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతోంది. మీ ఎస్ఐపీ పెట్టుబడులతో గరిష్ట లాభాలు పొందడం ఎలా? మీ రిటైర్మెంట్ నాటికి భారీ నిధిని సమకూర్చుకోవాలంటే 'స్టెప్-అప్ ఎస్ఐపీ' ఉత్తమ మార్గం. ప్రతి ఏటా మీ పెట్టుబడిని కనీసం 10 శాతం పెంచడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని అధిగమించి, కాంపౌండింగ్ ప్రయోజనాలను పొందవచ్చు. ఒకవేళ ఆర్థిక ఇబ్బందులు ఎదురైతే, పెట్టుబడిని పూర్తిగా ఆపేయకండి. దానికి బదులుగా 'పాజ్' ఆప్షన్‌ను ఉపయోగించుకోండి. దీనివల్ల ఎలాంటి పెనాల్టీలు లేకుండా మీ ఇన్వెస్ట్‌మెంట్ ప్రయాణాన్ని కొనసాగించవచ్చు. ఇది మీ ఆర్థిక క్రమశిక్షణను దెబ్బతినకుండా కాపాడుతుంది. మ్యూచువల్ ఫండ్ ఖాతాదారులకు కేవైసీ నిబంధనలు ఇప్పుడు తప్పనిసరి అయ్యాయి. జూలై నెలలో మీ లావాదేవీలు నిలిచిపోకుండా ఉండాలంటే, మీ మొబైల్ నంబర్ మరియు ఈమెయిల్ ఐడీని వెంటనే వెరిఫై చేసుకోండి. చాలా మంది ఇన్వెస్టర్ల కేవైసీ రికార్డులు అప్‌డేట్ కాకపోవడం వల్ల లావాదేవీలు ఫెయిల్ అవుతున్నాయి. ఆన్‌లైన్‌లో మీ కేవైసీ స్టేటస్‌ను చెక్ చేసుకోవడానికి కేవలం కొన్ని నిమిషాలు మాత్రమే పడుతుంది. ఈ చిన్న పని మీ పెట్టుబడులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూస్తుంది.ముఖ్యమైన అంశం జూలైలో చేయాల్సిన పని ఆర్థిక ప్రయోజనం కేవైసీ వెరిఫికేషన్ ఆన్‌లైన్‌లో స్టేటస్ చెక్ చేయండి ఎస్ఐపీ ఫెయిల్ కాకుండా ఉంటుంది స్టెప్-అప్ చెక్ నెలవారీ మొత్తాన్ని 10% పెంచండి వేగంగా సంపద వృద్ధి పోర్ట్‌ఫోలియో మిక్స్ స్మాల్-క్యాప్ ఎక్స్‌పోజర్‌ను సరిచూసుకోండి నష్టపోయే రిస్క్ తగ్గుతుంది టాక్స్ ప్లానింగ్ జుూూ ఆప్షన్లను పరిశీలించండి సెక్షన్ 80జ కింద పన్ను ఆదా మీ మ్యూచువల్ ఫండ్ పోర్ట్‌ఫోలియోను ఇలా మెరుగుపరుచుకోండి మీ పోర్ట్‌ఫోలియోలో లార్జ్-క్యాప్ మరియు స్మాల్-క్యాప్ ఫండ్ల మధ్య సరైన సమతుల్యత ఉండేలా చూసుకోవాలి. స్మాల్-క్యాప్ ఫండ్లు వేగంగా పెరిగినప్పుడు, మీ పోర్ట్‌ఫోలియోలో రిస్క్ కూడా పెరుగుతుంది. అందుకే ఎప్పటికప్పుడు రీబ్యాలెన్సింగ్ చేయడం ముఖ్యం. తెలుగు ఇన్వెస్టర్లు తమ శాలరీ క్రెడిట్ అయ్యే తేదీలకు అనుగుణంగా జూలై ఎస్ఐపీ తేదీలను మార్చుకోవడం మంచిది. అలాగే, రెగ్యులర్ ఫండ్లతో పాటు పన్ను ఆదా కోసం ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్స్ ను కూడా పరిశీలించండి. ఈ జాగ్రత్తలు మీ ఆర్థిక భవిష్యత్తును భద్రంగా ఉంచుతాయి. భారతీయ మార్కెట్లలో రిటైల్ ఇన్వెస్టర్ల హవా పెరగడం ఆర్థిక స్వాతంత్ర్యానికి నిదర్శనం. సంపదను సృష్టించుకోవడానికి ఎస్ఐపీ అనేది అత్యంత శక్తివంతమైన సాధనం. కేవైసీ నిబంధనలు పాటిస్తూ, క్రమం తప్పకుండా పెట్టుబడులు పెట్టడం ద్వారా మీ కష్టార్జితాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఈ జూలై నుంచే సరైన ప్రణాళికతో మీ చిన్న పొదుపును పెద్ద మొత్తంగా మార్చుకునే దిశగా అడుగులు వేయండి.

# డెల్ అవార్డుతో భారత్‌కు మరో అరుదైన గౌరవం!






అంతర్జాతీయ వేదికపై సత్తా టెక్నాలజీస్ మరో అంతర్జాతీయ ఘనతను సాధించింది. డెల్ గ్లోబల్ అలయన్స్ 'పార్ట్నర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును కైవసం చేసుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హైబ్రిడ్ క్లౌడ్ సొల్యూషన్స్ అందించడంలో అగ్రగామిగా ఉందని ఈ అవార్డు నిరూపించింది. గ్లోబల్ టెక్నాలజీ రంగంలో భారతీయ ఐటీ కంపెనీల ప్రాబల్యం ఏ స్థాయిలో పెరుగుతోందో చెప్పడానికి ఇది ఒక నిదర్శనం. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌లో భారత ఐటీ రంగానికి ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుంది. భారతీయ ఐటీ కంపెనీలు కేవలం సపోర్ట్ సర్వీసులకే పరిమితం కాదని ఈ విజయం చాటిచెప్పింది. ప్రైవేట్ , ఎడ్జ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లోనూ మన కంపెనీలు ఇప్పుడు లీడర్లుగా ఎదుగుతున్నాయి. క్లిష్టమైన డేటాను వివిధ క్లౌడ్ ప్లాట్‌ఫారమ్‌లలో మేనేజ్ చేయడంలో ఎజూువఎష్త్ర అందిస్తున్న సేవలు అంతర్జాతీయ క్లయింట్లకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. డెల్‌తో కలిసి చేస్తున్న ఈ ప్రయాణం భారతీయ ఇంజనీరింగ్ సత్తాను ప్రపంచానికి చాటుతోంది. , హైబ్రిడ్ క్లౌడ్ సర్వీసుల్లో ఎజూువఎష్త్ర దూకుడు డేటా ప్లాట్‌ఫారమ్‌లు, సెక్యూర్ ఆర్కిటెక్చర్‌లను నిర్మించడంపై ఈ భాగస్వామ్యం ప్రధానంగా దృష్టి పెడుతోంది. డేటా భద్రతను కాపాడుకుంటూనే ని సమర్థవంతంగా ఎలా వాడుకోవాలో కంపెనీలు ఇప్పుడు ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఈ ఆవిష్కరణలన్నీ భారత్‌లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ ద్వారానే ఎక్కువగా జరుగుతున్నాయి. దీనివల్ల అంతర్జాతీయ స్థాయిలో కుదుర్చుకునే భారీ కాంట్రాక్టుల స్వరూపమే మారిపోతోంది. గ్లోబల్ టెక్నాలజీ ఇన్నోవేషన్‌లో భారత్ ఇప్పుడు కేంద్ర బిందువుగా మారింది. ఉద్యోగుల విషయానికి వస్తే, హై-ఎండ్ రోల్స్‌కు మంచి డిమాండ్ ఉండబోతోందని ఈ అవార్డు సూచిస్తోంది. క్లౌడ్ సెక్యూరిటీ, ఆటోమేషన్, డెవలప్‌మెంట్ నిపుణులకు అవకాశాలు భారీగా పెరుగుతున్నాయి. ఫ్రెషర్లు, అనుభవజ్ఞులు కొత్త సర్టిఫికేషన్లు పొందడం ద్వారా తమ కెరీర్‌ను మెరుగుపరుచుకోవచ్చు. ప్రస్తుతం ఐటీ రంగం స్కిల్-బేస్డ్ హైరింగ్ వైపు మొగ్గు చూపుతోంది. ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, ఈ అడ్వాన్స్‌డ్ ప్రాజెక్టుల వల్ల ఉద్యోగాల్లో స్థిరత్వం కనిపిస్తోంది. భవిష్యత్తు.. ఐటీ రంగంపై ప్రభావం ఇన్వెస్టర్లు, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు ఇలాంటి అంతర్జాతీయ గుర్తింపులను నిశితంగా గమనిస్తుంటారు. ఇలాంటి అవార్డులు కంపెనీలకు మరిన్ని కొత్త డీల్స్ రావడానికి, మార్కెట్‌లో మంచి పట్టు సాధించడానికి దోహదపడతాయి. ఐటీ రంగం కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, హైబ్రిడ్ క్లౌడ్ వంటి విభాగాలు మాత్రం వృద్ధి చెందుతూనే ఉన్నాయి. క్లయింట్లు ఇప్పుడు నాణ్యమైన సేవలతో పాటు నమ్మకమైన ట్రాక్ రికార్డును కోరుకుంటున్నారు. భారీ కాంట్రాక్టులపై సంతకం చేసే ముందు కంపెనీల గత విజయాలను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. మారుతున్న ఐటీ రంగంలో ఉద్యోగార్థులకు ఈ పరిణామాలు దిశానిర్దేశం చేస్తాయి. హైబ్రిడ్ క్లౌడ్ నిపుణులకు జీతాలు కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. ఎజూువఎష్త్ర అమెరికాలో తన కార్యకలాపాలను విస్తరిస్తున్నప్పటికీ, దానికి ప్రధాన బలం మాత్రం భారతే. టెక్నాలజీలో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండటమే విజయానికి ఏకైక మార్గమని ఈ సక్సెస్ స్టోరీ నిరూపిస్తోంది.



# సూర్యతో హోంబలే ఫిలింస్ భారీ ప్రాజెక్ట్.. 'జై భీమ్' కాంబో రిపీట్.. ఫ్యాన్స్‌కు బిగ్ సర్‌ప్రైజ్!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులకు అదిరిపోయే గుడ్ న్యూస్ వచ్చింది. 'కేజీఎఫ్', 'సలార్', 'కాంతార' వంటి పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన హోంబలే ఫిలింస్ తమ తదుపరి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించింది. సూర్య హీరోగా, 'జై భీమ్' దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వంలో ఈ భారీ చిత్రం రూపొందనుండటం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గత కొన్ని రోజులుగా సూర్య–జ్ఞానవేల్ కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందనే వార్తలు వినిపించినప్పటికీ, ఈ ప్రాజెక్ట్‌ను హోంబలే ఫిలింస్ నిర్మించనుండటం మాత్రం అభిమానులకు ఊహించని సర్‌ప్రైజ్‌గా మారింది. భారీ నిర్మాణ విలువలకు పేరుగాంచిన ఈ సంస్థతో సూర్య తొలిసారి చేతులు కలపడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ సందర్భంగా హోంబలే ఫిలింస్ విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఫ్రేమ్ బై ఫ్రేమ్, సినిమా బై సినిమా, పోరాటం బై పోరాటం తనకంటూ ఓ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న నటుడు. నిజాయితీతో కూడిన పాత్రలు, జీవితాలను ప్రతిబింబించే కథలు, ధైర్యం మరియు నమ్మకంతో సాగిన మూడు దశాబ్దాల అద్భుత ప్రయాణం. ఈ తరం అత్యంత సాహసోపేతమైన నటుడు ఇప్పుడు తన కెరీర్‌లోనే అతిపెద్ద వేదికపైకి అడుగుపెడుతున్నారు" అంటూ సూర్య సినీ ప్రయాణాన్ని సంస్థ కొనియాడింది.ఇక ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు టెక్నికల్ టీమ్ కూడా భారీగానే సిద్ధమైంది. విజయ్ కిరగందూర్, చలువే గౌడ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సూర్య సరసన కాయదు లోహర్ హీరోయిన్‌గా నటించనున్నారు. సంగీత దర్శకుడిగా సాయి అభ్యంకర్ పనిచేస్తుండగా, ఎస్.ఆర్. కతీర్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించనున్నారు. ఎడిటింగ్ బాధ్యతలను ఫిలోమిన్ రాజ్ చేపట్టనున్నారు. సామాజిక అంశాలను బలంగా చెప్పే దర్శకుడిగా గుర్తింపు పొందిన టి.జె. జ్ఞానవేల్, నటనకు కొత్త నిర్వచనం చెప్పే సూర్య, భారీ నిర్మాణ విలువలకు పేరుగాంచిన హోంబలే ఫిలింస్ కలయికలో వస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, కథాంశం, షూటింగ్ షెడ్యూల్ తదితర వివరాలను మేకర్స్ త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రస్తుతం సూర్య కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లలో ఇది ఒకటిగా మారింది.




# వైజాగ్ వేదికగా 'లెనిన్' ట్రైలర్ విడుదల .. భారీ ఈవెంట్‌కు రంగం సిద్ధం

అక్కినేని అఖిల్ అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మాస్ కంబ్యాక్ మూవీ 'లెనిన్' ఇప్పుడు ప్రమోషన్స్‌లో వేగం పెంచింది. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొనగా, తాజాగా ట్రైలర్ లాంచ్‌కు సంబంధించిన అప్‌డేట్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతోంది. చిత్ర బృందం 'లెనిన్' థియేట్రికల్ ట్రైలర్‌ను జూన్ 30న విశాఖపట్నంలో గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించింది. సాయంత్రం 4 గంటలకు నగరంలోని ప్రముఖ శరత్ థియేటర్‌లో ఈ ఈవెంట్ జరగనుంది. ట్రైలర్ లాంచ్ కోసం ఇప్పటికే భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అఖిల్ అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోస్టర్‌లో అఖిల్ పూర్తిస్థాయి రస్టిక్ లుక్‌లో సైకిల్ తొక్కుతూ కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. డస్ట్‌తో నిండిన గ్రామీణ వాతావరణంలో ఊరమాస్ అవతార్‌లో దర్శనమిచ్చిన అఖిల్, తన కెరీర్‌లో ఇప్పటివరకు కనిపించని కొత్త గెటప్‌లో కనిపిస్తున్నారు. 'ఏజెంట్' తర్వాత అఖిల్ నుంచి వస్తున్న ఈ సినిమా ఆయన కెరీర్‌కు కీలకంగా మారనుంది. చాలా కాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న అఖిల్, ఈసారి పూర్తిస్థాయి మాస్ యాక్షన్ కథను ఎంచుకోవడం విశేషం. గ్రామీణ నేపథ్యం, ఎమోషన్స్, యాక్షన్ అంశాలతో రూపొందుతున్న ఈ చిత్రం అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రంలో అఖిల్ సరసన యువ నటి భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. వీరిద్దరి కెమిస్ట్రీ కూడా సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మనం ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై మంచి అంచనాలు నెలకొన్నాయి. జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'లెనిన్' చిత్రం అఖిల్ కెరీర్‌లో అత్యంత కీలకమైన సినిమాగా భావిస్తున్నారు. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# 'చంద్రప్పన్' సినిమా ట్రైలర్ లాంచ్




డా.పి.యష్మన్, సోనాలీ హీరో హీరోయిన్లుగా చేసిన సినిమా 'చంద్రప్పన్'. యష్మన్ హీరోగా నటించడంతో పాటు స్టోరీ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్, లిరిక్స్, డైరెక్షన్ చేస్తున్నారు. జూలై 24న ఈ మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. దర్శకుడు వి. సముద్ర, నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హీరో, డైరెక్టర్ యష్మన్ మాట్లాడుతూ..మేం చాలా జాగ్రత్తగా మంచి కంటెంట్‌తో ప్రేక్షకుల అభిరుచికి తగినట్లు మూవీ చేశాం. చాలా మంచి కాస్టింగ్ ఉంది. వాళ్లంతా డైరెక్టర్‌గా నేను ఎలా చెబితే అలా ఫెర్ఫార్మెన్ ఇచ్చారు. మా మూవీ అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందని నమ్ముతున్నాం. ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాం. జూలై 24న రిలీజ్ అవుతున్న మా సినిమాను కూడా ఇలాగే సపోర్ట్ చేయండి అని అన్నారు.




# 'ఈ నగరానికి ఏమైంది' మళ్లీ వస్తోంది.. సీక్వెల్‌కి రిలీజ్ డేట్ ఫిక్స్

యువ దర్శకుడు తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన కల్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఈ నగరానికి ఏమైంది' తెలుగు ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సంగతి తెలిసిందే. 2018లో విడుదలైన ఈ సినిమా మొదట థియేటర్లలో సాధారణ విజయాన్ని అందుకున్నప్పటికీ, తర్వాత ఓటీటీ మరియు టెలివిజన్ వేదికల ద్వారా విపరీతమైన క్రేజ్ సంపాదించింది. ముఖ్యంగా యువతలో ఈ సినిమాకు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది.ఇప్పుడు ఆ కల్ట్ క్లాసిక్‌కు సీక్వెల్‌గా 'ఈ నగరానికి ఏమైంది రిపీట్' ప్రేక్షకుల ముందుకు రానుంది. సోమవారం చిత్ర బృందం అధికారికంగా సినిమా విడుదల తేదీని ప్రకటిస్తూ ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. ఈ చిత్రాన్ని నవంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.మొదటి భాగంలో నలుగురు స్నేహితుల మధ్య జరిగే సరదా ప్రయాణం, వారి జీవితాల్లోని ఎమోషన్స్, ఫన్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడు సీక్వెల్‌లో కూడా అదే ఫ్రెండ్‌షిప్ బాండింగ్‌ను మరింత కొత్త కోణంలో చూపించబోతున్నట్లు సమాచారం.ఈసారి కథ ఎలాంటి నేపథ్యంతో సాగనుంది? పాత పాత్రలు మళ్లీ కనిపిస్తాయా? కొత్త పాత్రలు ఎవరెవరు? అనే అంశాలపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. మొదటి భాగంలో నటించిన విశ్వక్ సేన్, సుశాంత్ రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమాను తమ అద్భుత నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా వారి కామెడీ టైమింగ్, స్నేహితుల మధ్య సంభాషణలు ఇప్పటికీ సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంటాయి.సీక్వెల్‌లో కూడా ఈ ప్రధాన నటీనటులు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. తాజాగా విడుదలైన వీడియోలో నలుగురు హీరోలు విశ్వక్ సేన్, సాయినాథ్ మాగంటి, అభినవ్ గోమఠం, వెంకటేష్ కాకుమాను ఓ కార్ లో ముస్తఫా.. సాంగ్ పెట్టుకొని వెళ్తున్నట్టు కనిపించింది. ఈ సారి గోవా నుంచి థాయిలాండ్ కి వెళ్లే ట్రిప్ తో కథ ఉంటుందని అర్ధమవుతుంది. "గ్యాంగ్ ఈజ్ బ్యాక్" అనే భావనను కలిగించేలా రూపొందించిన ఈ వీడియో ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచింది.

# అయ్యప్ప భక్తులకు పునకాలు తెప్పించే పాట




గత కొన్నాళ్లుగా వరస సినిమాలు చేస్తున్నప్పటికీ సక్సెస్ అందుకోలేకపోతున్న హీరో రవితేజ.. ప్రస్తుతం 'ఇరుముడి' అనే మూవీ చేస్తున్నాడు. అయ్యప్ప స్వామి బ్యాక్‌డ్రాప్‌లో తండ్రి–కూతురు సెంటిమెంటే దీని స్టోరీ. ఆగస్టు 21న థియేటర్లలో రిలీజ్ కానుందని కొన్నిరోజులు క్రితమే ప్రకటించారు. ఇప్పుడు 'ఇరుముడి కట్టు' అంటూ సాగే తొలి పాటని విడుదల చేసి ప్రమోషన్స్ మొదలుపెట్టారు. 'ఇరుముడి కట్టు' పాట గురించి అయ్యప్ప భక్తులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే సదరు గీతం నుంచి లిరిక్స్ తీసుకున్నప్పటికీ ట్యూన్ మాత్రం చాలావరకు మార్చేశారు. 'స్వామియే అయ్యప్పో.. అయ్యప్పో స్వామియే' అనే లిరిక్స్, ట్యూన్ మాత్రం అలానే ఉంచేశారు. అయినా సరే ఈ గీతం వినడానికి బాగుంది. ప్రియా భవానీ శంకర్ హీరోయిన్ కాగా శివ నిర్వాణ దర్శకుడు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతమందిస్తున్నారు

EDITOR, PRINTER AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri -515411,Anantapur District Andra Pradesh,Published at #1/111, SC PETA,RAMPAYARRAM PALEM,GOKARAM (V&P),GOKARAM (M), GOKARAM.EAST GODAVARI-533286Andra Pradesh EDITOR B.JAVEED BASHA PRGI. NO : APTEL/26/A4786, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com